జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 12 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 96 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : ధూమ్ర యోగము , ఫలితము: ధననష్టము , కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## ఉగ్రవాదులకు చోటు లేకుంటే లాడెన్ ఎలాఉన్నాడు

### పాక్‌కు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రశ్న

బ్రస్సెల్స్,జూన్11(ప్రజాజ్యోతి): యూరోపియన్ యూనియన్ నేతలతో చర్చల కోసం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బ్రస్సెల్స్‌లో ఉన్నారు. ఈ పర్యటనలో పాకిస్తాన్ తీరును మరోసారి ఆయన ఎండగట్టారు. కాశ్మీర్‌లో ఉగ్రదాడి తర్వాత

మిగతా1 2లో..

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

### నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ

మిగతా 2లో..

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

## వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం, స్థల మార్పు

- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కేసీఆర్
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాలపాటు కేసీఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ



హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు,

మిగతా 2 లో..

## కాళేశ్వరంపై అసలు విషయాలు బయటపెడతా

- నేను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కేసీఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శత్రువు కేసీఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్‌రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ,జూన్11(ప్రజాజ్యోతి): తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం

మిగతా 2 లో..



## వారిది అల్ప మనస్తత్వం

- కాళేశ్వరంతో కరువును తరిమిన నేత
- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కేసీఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా.. సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కేసీఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కేసీఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేసీఆర్ నిబద్ధ రాజకీయనేత: హరీష్ రావు

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు

మిగతా 2 లో..

## ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

- దాదాపు 9 గంటల పాటు అధికారుల ప్రశ్నలు
- తెలియదు.. జ్ఞాపకం లేదంటూ సమాధానం
- 14న మరోమారు విచారణకు రావాలని ఆదేశం



హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. ప్రభాకర్ రావును 9 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. జూన్ 14న మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించారు. నేడు సుదీర్ఘంగా ప్రభాకర్ రావుని సిట్ ప్రశ్నించింది. చాలా ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానాలను దాటవేశారు. కొన్ని ప్రశ్నలకు అధికారికం, వ్యక్తిగతం అంటూ సమాధానాలు ఇచ్చారు. ఇంకొన్ని వాటికి అయితే తెలీదు, గుర్తులేదు అంటూ ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చారు. కొంత సమాచారాన్ని ధ్రువీకరించలేను అంటూ సిట్ అధికారులతో చెప్పారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 14న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులను కలిపి

మిగతా 2 లో..

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

### హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు.

మిగతా 12 లో..

## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

- రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి
- గాయని మంగ్లీపై కేసు నమోదు
- ఒకరు గంజాయి సేవించినట్లు గుర్తింపు
- పార్టీకి పిలిస్తే వెళ్ళానని చెప్పిన నటి దివి




రంగారెడ్డి,జూన్11(ప్రజాజ్యోతి): సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు

మిగతా 12 లో..

## ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

### వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు

### అడ్లూరికి సంక్షేమం, శ్రీహరికి క్రీడలు, యువజనం

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశు సంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు-తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు-సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో



భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

## పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బీఆర్ఎస్

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠినచర్యలు తప్పవు: శ్రీధర్ బాబు



హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బిఆర్ఎస్ ఉందన్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది.

మిగతా 12 లో..

## ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులు వందకోట్ల మాటే

### విల్లాలు, ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి ఎసిబి సోదాల్లో భారీగా బయటపడ్డ ఆస్తులు

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసం, కార్యాలయం, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించారు. కళ్లు చెదిరిపోయేలా ఆస్తులు ఉన్నట్లు తేలింది. శ్రీధర్ తన పదవిని అడ్డం

మిగతా 12 లో..

# సంపాదకీయం

## అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్ధతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు..అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉ



ందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

## వారిది అల్ప మనస్తత్వం

మొదటిపేజీ తరువాయి..

చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేదు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకియాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు. తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు



## కాళేశ్వరంపై అసలు విషయాలు బయటపెడతా

మొదటిపేజీ తరువాయి..

రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




## ఉగ్రవాదులకు చోటు లేకుంటే లాడెన్ ఎలాఉన్నాడు

మొదటిపేజీ తరువాయి..

భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణను ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న చర్యలుగా చూడాలని, కేవలం ఇరు దేశాల మధ్య సరిహద్దు సమస్యగా చూడొద్దని వెస్టర్న్ దేశాలకు పిలుపునిచ్చారు. యూరోపియన్ న్యూస్ వెబ్‌సైట్ యూరాక్టివ్‌తో మాట్లాడుతూ, యూరప్‌లో మారుతున్న భౌగోళిక రాజకీయాలు, భవిష్యత్తులో మెరుగైన ఈయూ-భారత్ సంబంధాలపై ఆయన మాట్లాడారు. రష్యా-చైనా మధ్య పెరుగుతున్న సంబంధాల మధ్య, భారత్ ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరుగుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ కింద భారత్ తీసుకున్న చర్యలను రెండు అణ్వాయుధ దేశాల మధ్య సంఘర్షణగా వెస్టర్న్ మీడియా చిత్రీకరించడాన్ని విమర్శించారు. ఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్ సైనిక పట్టణంఅబోటాబాద్‌లో ఎలా సురక్షితంగా ఉన్నాడు..? అని ప్రశ్నించారు. ఇది కేవలం భారత్ పాకిస్తాన్ సమస్య కాదని, ఉగ్రవాదం గురించి అని, ఉగ్రవాదం చివరకు మిమ్మల్ని కూడా వెంటాడుతుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ యుద్ధంలో పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షలకు భారత్ ఎందుకు మద్దతు తెలపలేదని ప్రశ్నించిన నేపథ్యంలో.. భారత్ ఉక్రెయిన్, రష్యాలతో మంచి సంబంధాలు కలిగి ఉందని చెప్పారు. భారత్‌పై పాకిస్తాన్ దాడులు చేసిన సమయంలో వెస్టర్న్ దేశాలు పాకిస్తాన్‌కి మద్దతు తెలిపిన విషయాన్ని జైశంకర్ గుర్తు చేశారు. స్వాతంత్య్రం అనంతరం పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్‌లోకి ఆక్రమణదారుల్ని పంపిన సమయంలో ఈ వెస్టర్న్ దేశాలు పాకిస్తాన్‌కి మద్దతు తెలిపాయని అన్నారు.

## అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

## ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

మొదటిపేజీ తరువాయి..

సిట్ విచారించనునట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రభాకర్ రావు నుంచి సిట్ స్వాధీనం చేసుకోలేదు. అయితే కొన్నింటికి రాత పూర్వకంగా సమాధానాలు తీసుకుంది. జూన్ 9న ప్రభాకర్ రావు సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు- విచారించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందు ఉంచి ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన వాడిన అధికారిక, అనధికారిక సెల్‌ఫోన్లను తమకు అప్పగించాలని సిట్ అధికారులు మొదటిరోజు ఆదేశించారు. సెల్‌ఫోన్లతో పాటు- ల్యాప్‌టాప్, మ్యాక్ నోట్‌బుక్‌లను సైతం తీసుకురావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్నారు. కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో జూన్ 8న రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు- తెలుస్తోంది.

# రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన

### మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు.. పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్

నల్గొండ,జూన్11(ప్రజాజ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ-వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు- మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు- సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు- కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు- కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే






**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జూన్ 11 ప్రజాజ్యోతి :** ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కొరకు భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు.

జిల్లాలోని వాంకిడి మండలం అర్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సందర్శించి అర్జీదారుల సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసి రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు వివిధ రకాల సమస్యలపై వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా వేరు చేయాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించవలసిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి తమ పరిధిలో లేని దరఖాస్తులను పై స్థాయికి పంపించాలని తెలిపారు రైతులు భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ డి.కవిత మండల సర్వేయర్ పుల్గం రామకృష్ణ గిర్ధవార్ రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వాంకిడి మండలంలో నామమాత్రపు రెవెన్యూ సదస్సులు



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 11 ప్రజాజ్యోతి :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులను స్థానిక మండల అధికారులు మాత్రం నామమాత్రముగా సమావేశాలు నిర్వహిస్తూ సమయపాలన పాటించకుండా వివరిస్తున్న వైనం ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునే దిశగా ప్రభుత్వ పథకం భూభారతి పేరుతో నిర్వహిస్తున్న సదస్సులను ప్రజలకు సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లేకుండా చేస్తున్న అధికారుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక మండల అధికారుల తీరు పై సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది వాంకిడి మండలంలో భూ భారతి పేరుతో సదస్సులు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారుల తీర్పట్ల అసంతృప్తి ప్రజలకు కనీస సమస్యలు వివరించే అవకాశం లేకుండా అధికారుల ఇష్టమొచ్చినట్లు వివరిస్తున్నారని ఆరోపిస్తున్న స్థానిక ప్రజలు అధికారులు ప్రజల సమస్యలు వివరంగా విని వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్‌కు సన్మానం



**కాగజ్ నగర్ రూరల్: జూన్ 11(ప్రజాజ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలోని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కొమురం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యాలయం వద్ద ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి.ప్రవీణ్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్‌తో రావడం జిల్లా కమిటీ సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాస్ నాగేష్,



కాగజ్ నగర్ మండల ఉపాధ్యక్షులు పోలోజి సంతోష్ కుమార్, జాయింట్ సెక్రటరీ దుర్గం సంతోష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం సంతోష్, యువకులు కస్తూరి అఖిలేష్, మద్దెల సురేష్, సల్వాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్పీ శాంతి లాల్ సుభాష్ పటేల్




**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 11 ప్రజాజ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నూతన ఎస్పీ శాంతి లాల్ సుభాష్ పటేల్

## అమ్మ మాట - అంగన్వాడీ బాట




**బెల్లంపల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలోని 33వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు, అంగన్వాడి సెంటర్ల యొక్క ప్రాధాన్యత పలువురు ప్రజలకు, లబ్ధిదారులకు తెలియజేశారు, మూడు సంవత్సరాలు దాటిన పిల్లలు అందరూ అంగన్వాడీలో చేర్పించాలని ఫ్రీ స్కూల్ మెటీరియల్ ప్రదర్శన చేశారు, ప్లకార్డులతో బస్తీ వీధులలో ర్యాలీ నిర్వహించారు, అంగన్వాడి పిల్లలకు ఎగ్ బిర్యానీతో భోజనం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ ప్రసన్న, అంగన్వాడి టీచర్లు పద్మావతి, రాజేశ్వరి. ఆయాలు భాగ్య, సునీత, మునెమ్మ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమనలపై చర్యలు తీసుకోవాలి

**- భూభారతి రెవెన్యూ సదస్సులో విడిసిల ఫిర్యాదు**




**ఖానాపూర్ జూన్ 11 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండల కేంద్రంలోని తిమ్మాపూర్ శివారులో గల ఫారెస్ట్ కాంట్రాక్టర్ అసోసియేషన్ చెందిన రెండే ఎకరాలు మార్కెట్ కమిటీరోడ్డులో ని మందొడ్డలో గల మరో భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఖానాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన తిమ్మాపూర్ భూభారతి రెవెన్యూ సదస్సులో ఖానాపూర్ తిమ్మాపూర్ గ్రామాభివృద్ధి కమిటీల సభ్యులురెవెన్యు ఇన్స్పెక్టర్ నగేష్‌కు ఫిర్యాదు చేసి దరఖాస్తులు సమర్పించుకున్నారు. గత అనేక సంవత్సరాలుగా అక్రమదారులు నానా రకాలుగా భూమిని అక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని ఫారెస్ట్ అసోసియేషన్ భూమికి ఇప్పటికే పట్టాదార్ పాస్బుక్ దరఖాస్తు చేశారని దీని రద్దు చేయాలన్నారు అలాగే మందొడ్డ భూమిని కుల సంఘాలు కొనుగోలు చేసిన దాన్ని తిరిగి అక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోని పట్టా రద్దు చేయలని అన్నారు ఇందులో ఖానాపూర్ తిమ్మాపూర్ విడిసి అధ్యక్షులు సతీష్ రావు దేశ్పాండే బిసి రాజన్న లతోపాటు మైలారపు గంగాధర్ లాండేరి కిషన్ నేత షా మ్ ఆప్కారి నరసయ్య దాసరి భీమన్న కొత్తపల్లి సురేష్ కుమార్ బిసి రమేష్ ద్యావతి రాజేశ్వర్ మంత్రరాజ్యం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములకు రక్షణ కవచముల భూభారతి

**- భూబారతి రెవిన్యూ సదస్సులో రైతుల అన్ని సమస్యలకు పరిష్కారం**




**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 11 :** భూభారతి రెవిన్యూ సదస్సులలో అన్ని సమస్య లకు పరిష్కారం లభిస్తుందని బజార్ హత్నూర్ తహసీల్దార్ తెలిపారు. బుధవారం రోజు బజార్ హత్నూర్ మండలం లోని జాతర్ల, ధర్మపురి గ్రామాలలో భూ భారతి రెవిన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులు వారికి ఉన్న ప్రతీ సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించాలని, తహసీల్దార్ పరిధిలో పరిష్కారం అయ్యేవాటిని ఇక్కడే పరిష్కారం చేస్తామని అన్నారు. మా పరిధిలో పరిష్కారం కానీ వాటికీ పై అధికారులకి నివేదించి వారి ఆదేశాల మేరకు సమస్య లు తెరుస్తామన్నారు.విరాసతు, సాధాబైనామా, భూ పంపకాలు, వారసుల పట్టాలు, భుదాన్, సీలింగ్ తదితర మొదలయినా వాటికీ సంబంధం గల సమస్యలు, రైతుల చేళ్లకు రాకపోకలు ఇబ్బందిగా ఉన్న దరఖాస్తులు ఇవ్వాలన్నారు.ఈ రోజు కొనసాగిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో ధర్మపురిలో, అటు జాతర్లలో పలువురు రైతులు దరఖాస్తులను ఇవ్వగా స్వీకరించినట్లు తహసీల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ కె. శ్యామ్ సుందర్, డి టీ పవార్ హీరాలాల్, ఆర్ ఐ లు నూర్ సింగ్, మహేందర్లు, కార్యాలయ అధికారులు సాగర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరేష్, రమేష్, గౌతమ్, సల్మాన్, సంజీవ్, వికాస్, ఆశతాయి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రాజేశ్వర్, సంధ్య లు పంచాయతీ కార్యదర్శిలు నవనీత,ఆర్. ప్రవీణ్లు పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్లో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ



**ఖానాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి) :** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా ఖానాపూర్ పట్టణం అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిదండ్రులతో ర్యాలీ బుధవారం నిర్వహించారు 3,4 సంవత్సరాల విద్యార్థులను గుర్తించారు దీనిలో భాగంగా అక్షరాభ్యాసం సిడిపిఓ నాగ లక్ష్మి శ్యామల సూపర్వైజర్ శైలజ మహిళ సాధికారిక సంస్థ సరళ దేవి అంగన్వాడి టీచర్ అనూష ఆయా మెప్మా వరలక్ష్మి తల్లులు వివో లీడర్ లక్ష్మి హెచ్ఎం కవిత అంగన్వాడి టీచర్లు మానస మమత చందు రాణి గ్రామస్తులు సమక్షంలో జరిపించారు.

## రాజురాలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**ఖానాపూర్ జూన్ 11(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని రాజుర గ్రామంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు బుధవారం పంపిణీ చేశారు కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ పరంకుశం నరసింహస్వామి కార్యదర్శి రాణి ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ నారాయణరెడ్డి చందు నాయక్ తండా మాజీ సర్పంచ్ నిమ్మాజీ నాయక్ విలాస్ ఫరీద్ ఖాన్ నరసయ్య వంశీ కరోబార్ రాజేశ్వర్ తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొలకరి జల్లులు కురిసే.. హాలికులు మురిసే



**బోథ్, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** ఖరీఫ్ కోసం కర్షక కార్మికులు సిద్ధం ఉమ్మడి కుటుంబాల విచ్చిన్నం చిన్న కమతాల సమస్య ప్రధానంగా వ్యవసాయ రంగాన్ని పట్టిపీడిస్తున్నది. ఆధునిక టెక్నాలజీకి అవరోధంగా నిలుస్తున్నది. మృగశిర కార్తె పూర్ణిమ పంటల పనులు ప్రారంభం. ఏరువాక.ఎద్దు అరక యాటకుకట్టి గట్టి పప్పు ఆవకాయ కారం సద్ది మూట కట్టుకొని.. భుజాన సంకన తగులేసుకొని.. ఆ పచ్చని ప్రకృతి ఒడిలో జొన్న రొట్టె ఎల్లిపాయ కారం కలుపుకొని పరమాన్నముగా ఆరగిస్తూ అలసి సొలసి గెట్టుపై గమ్మత్తుగా సేద్యంలో సేద తీరుతూ.. భూతల్లిని పచ్చని పంటలతో పందిరిగా పరచాలనే పల్లె పల్లె అన్నదాతలకు అభినందనం.. హలి కుడా.అన్నం సృష్టించడానికి.. సాగుతున్నవ సాహో.. అన్నం పెట్టే ఓ అన్నదాత.. నల్లని నేలను సైతం పచ్చని పంటలు అనే అందమైన అలంకరణతో ధరణి మాత దరహాసముతో దన్నుగా నిలిచే.. ఇదిగో చూడండి నేల తల్లి వరసల పాపిటతో పచ్చని పూలకై సిద్ధం.. హలికుడనే నైపుణ్య ఇంజనీర్.. ఖచ్చితమైన కొలతలు వరసలు . కొట్టండి కొబ్బరికాయలు.. కోళ్లతో కొలిసి మొక్కలకై మొక్కులు. హలికులు.. అన్నదాతలు అందుకోండి పైవాడి ఆశీర్వాదాలు.ఖరీఫ్.. కర్షక కార్మికుల.. ఇష్ట కష్టం.. 65% గ్రామీణ భారత ప్రజలు వ్యవసాయమే జీవన ప్రధానాధారం. ఈ రంగంపై అనేక రంగాలు ఆధారపడి ఒకదానికొకటి అవినాభావ సంబంధాన్ని కలిగి ఉన్నాయి. భారతదేశ జాతీయ ఆదాయంలో 40 శాతం వ్యవసాయ రంగమే సమకూరుస్తుంది అనడంలో అతిశక్తి లేదేమో. ఇంత ప్రాముఖ్యత ఉన్న రంగం అయినా రుతుపవనాల మీద ఆధారపడి సాగుతున్న సాగు. వర్షాలు సమృద్ధిగా కురిసినప్పుడే రైతు ముఖంలో ముసి ముసి నవ్వులు పంట తీసే క్రమంలో అన్నదాత రెక్కలు ముక్కలు చేసుకుని రాత్రి పగలు అని తేడా లేకుండా నిజమైన కష్టజీవిగా సాగుతున్నాడు. పంటలు పండించే క్రమంలో తాను ఎంతో కష్టపడుతున్న సరియైన గిట్టుబాటు ధరలు లేక విలువిల్లాడుతున్న రైతన్న. ఒకనాడు ఇతర దేశాల నుండి ధాన్యాలను దిగుమతి చేసుకునే స్థాయిలో నుండి నేడు స్వయం సమృద్ధి సాధించిన దేశంగా వెలుగొందుతూ అవే దేశాలకు ఎగుమతి చేసే స్థాయిలో నేను భారతదేశం ఉన్నదంటే అది కర్షక కార్మికుల కష్టం. ఇది చాలా హర్షించదగ్గ విషయం 145 కోట్ల జనాభాకు సరిపడా ధాన్యాన్ని పండిస్తూ ధన రాశులుగా దండిగా ఉన్నాయంటే అది అన్నదాతల గొప్పతనమే. ఇంకా గొప్ప విషయమేమంటే ఆసియా ఖండంలోనే కాకుండా ప్రపంచంలోనే ఇటువంటి వాతావరణ శీతోష్ణస్థితి ని కలిగిన దేశం ఏదైనా ఉన్నదంటే మన భారతదేశమే ఉత్తరాన హిమాలయాలు పెట్టని కోట వలె ఉండి దేశానికి రక్షణనే కాకుండా రుతుపవనాలను సైతం భారతదేశానికి అందించుటలో ఘనమైన పాత్రను వహిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఆధునిక వ్యవసాయం వైపు గ్రామ గ్రామాలు సైతం ఆధునిక సాంకేతిక ఉపయోగిస్తూ ముందుకు సాగుతున్నాయి. అయినప్పటికీ ఇంకా మనదేశంలో కొన్ని రాష్ట్రాలే వ్యవసాయ రంగా ఆధునిక పోకడలను అందిపుచ్చుకుంటూ హరిత విప్లవంలో దూసుకుపోతున్నాయి. దీనికి అనేక రాజకీయ సామాజిక వాతావరణ కారణాలు. కొన్ని రాష్ట్రాల లోనీ కొన్ని ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నీటి వనరులు లేకపోవడం ఒక ఎత్తైతే ప్రభుత్వాలు దక్షిణాది రాష్ట్రాలపై పట్టించుకోకపోవడం మరొక్కటైతే చిన్నచూపు చూడడం ఇంకొక ఎత్తు. మన ప్రభుత్వాల ఆలోచనా విధానం పూర్తిస్థాయిలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో హరిత విప్లవ అనేది ప్రవేశపెట్టకపోవడం వ్యాపింప చేయకపోవడం కొంతవరకు కొన్ని రాష్ట్రాలు వ్యవసాయ పరంగా వెనుకబాటుతనంకు కారణం కూడా కావచ్చు. ఏదేమైనా కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగానికి మరింతగా ప్రాధాన్యతనిస్తూ హరిత విప్లవం ప్రతి రాష్ట్రంలో పక్కాగా అమలయ్యేలా చూడాలి. మరింతగా స్వయం సమృద్ధి సాధించాలి. ప్రపంచంలో భారతదేశం వ్యవసాయకంగా వెలిగిపోవాలి. జై కిసాన్ జయహో అన్నదాత ఈ ప్రపంచం ఉన్నంతవరకు అన్నదాతకు జేజేలు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 11 ప్రజాజ్యోతి :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం తో కలిసి వైద్యాధికారులతో మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా గర్భిణుల సంక్షేమంపై ముందస్తు ప్రణాళిక సమావేశం నిర్వహించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా, ఫైల్ ఏరియా వంటి వ్యాధుల ప్రబలకుండా నియంత్రించాలని కలుషిత నీరు త్రాగడం వల్ల కలిగే వ్యాధుల ప్రభావంపై ఆరోగ్య ఆశ కార్యకర్తలతో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆశ అంగన్వాడీ కార్యకర్తల వద్ద అందుబాటులో ఉంచాలని తెలిపారు నెలలు నిండిన గర్భిణులను ప్రసవం కొరకు ముందస్తు ప్రణాళిక రూపొందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మిషన్ భగీరథ అధికారులు పంచాయితీ కార్యదర్శులు సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ నెల 12వ తేదీ నుండి విద్యా సంవత్సరంలో పాఠశాలలు, గురుకులాలు కళాశాలలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా వంట చేసే సిబ్బందికి స్థానికంగా వైద్య పరీక్షలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని



తెలిపారు. గురుకులాలలో విధులు నిర్వహించే నర్సుల వద్ద అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద విధులు నిర్వహించే వైద్య సిబ్బంది ప్రతి పి.వి.పి.జి. గ్రామాన్ని సందర్శించి వ్యాధులు ప్రబలకుండా శిబిరాలు నిర్వహించాలని వర్షాకాలం దృష్ట్యా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు కార్యక్రమంలో వైద్యాధికారులు సంబంధిత అధికారులకు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం పునః ప్రారంభానికి పాఠశాలలను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జూన్ 11 ప్రజాజ్యోతి :** ఈ నెల 12వ తేదీ నుండి విద్యా సంవత్సరం పునః ప్రారంభం అవుతున్న సందర్భంగా పాఠశాలలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు బుధవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రత్యేక అధికారికి తగు సూచనలు చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవులు ముగించుకొని విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా పాఠశాలలోని గదులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా పాఠశాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. వంటగది నిత్యవసరాలు కూరగాయలు నిల్వ చేసే ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు అందించే మెనూలో తాజా కూరగాయలను నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని వంట సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నివేదికల సమర్పించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని విద్యార్థిని విద్యార్థులు త్వరగా పాఠశాలలకు హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి బయట మధ్యలో బడి మానివేసిన పిల్లలు తిరిగి పాఠశాలలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి వాంకిడి ఎస్.ఐ.సిబ్బంది పాల్గొన్నారు.

# అంధుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రిన్సిపల్ రాములు

నాగర్ కర్నూల్: జూన్ 11 ప్రజా జ్యోతి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రవేశాలు జరుగుతున్నాయని, ఇందులో 6 నుంచి 14 ఏళ్ల వయసు ఉండి 40 శాతం అందత్వం కలిగిన విద్యార్థులకు పాఠశాలలో అర్హత ఉంటుందని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా వసతి,భోజనం,దుస్తులు అందిస్తారని అన్నారు. ప్రవేశాలకు మహబూబ్ నగర్ లోని పిల్లలమర్రి రోడ్డులోగల పాఠశాలలో సంప్రదించాలని ఇతర వివరాలకు చరవాణి నెంబర్9618243794 సంప్రదించాలన్నారు.

# పటిష్ట భద్రతలో ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్

– జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్





గద్వాల జూన్11(ప్రజాజ్యోతి ప్రతినిధి):ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు(ఈవీఎం)లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తాం: ఎమ్మెల్యే జీఎంఆర్





దేవరకద్ర జూన్ 11 (ప్రజా జ్యోతి ) ఆలయ అభివృద్ధి కోసం తాను అన్ని విధాల కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారము కౌకుంట్ల మండల కేంద్రంలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ సి జి యఫ్ నిధుల నుండి 40 లక్షల రూపాయలతో చేపట్టిన శివాలయం పునర్నిర్మాణం కొరకై దేవాలయం వద్ద పనుల కోసం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. తదుపరి స్వామివారిని దర్శించుకున్నరు. శివాలయ నిర్మాణం పనులు కూడా త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద కుమార్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి స్వప్న కిషన్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# రాష్టంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ప్రాంతం లేదు

– ఏడాది కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
– 50 కోట్ల విలువగల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పంపిణీ
– ప్రజా ప్రభుత్వంలో దళారులకు చోటు లేదు – వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి





వనపర్తి ప్రతినిధి, జూన్ 11 (ప్రజా జ్యోతి): ఇళ్లు లేని నిరుపేదలకు అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరయ్యారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు గాను మొదటి దశలో 770 ఇళ్ళు మంజూరు చేయగా రెండవ దశలో 2730 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి బుధవారం మంజూరు పత్రాల పంపిణీ చేశారు. మొదటి, రెండవ దశలో మంజూరు చేసిన ఇళ్లను కలుపుకొని ఘనపూర్ మండలానికి 402, గోపాల్పేట 419, పెబ్బేరు 355, పెబ్బేరు మున్సిపాలిటీకి 143, పెద్దమందడి 376, రేవల్లి 205, ఎదుల 162, శ్రీరంగాపూర్ 266, వనపర్తి మండలానికి 453, వనపర్తి మున్సిపాలిటీకి 575, మూసాపేట 14, అడ్డకుల 60 వెరసి 3430 ఇళ్లను జిల్లా కలెక్టర్ ద్వారా ఆమోదం పొంది మంజూరు పత్రాలు జారీ చేయడం జరిగింది. మరో 70 లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం, పట్టణం లేదని చెప్పారు. ఒక్కొ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున 3500 ఇండ్లకు రూ.175 కోట్లు కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వెచ్చిస్తున్నామని తెలిపారు. ఈ రోజు రూ.50 కోట్ల విలువగల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు స్వీకరించిన లబ్ధిదారులు 45 రోజులలో ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గత పాలకులు మోసపూరితంగా తెచ్చిన ధరణి ని బంగాళాఖాతంలో పడేసి, రైతుల భూ సమస్యలను శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి చట్టం అమలు పరుస్తూ, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ పారదర్శకంగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్, అధికారులను అభినందించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశ చరిత్రలో లేని విధంగా 26 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లతో రుణమాఫీ, సన్నబియ్యం కు 500 రూపాయలు బోనస్, ఆడ బిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 లోపు యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. హైదరాబాదులో జూబ్లీహిల్స్ లో బంజారాహిల్స్ లో వనపర్తిలో ఉన్న శ్రీమంతులు తింటున్న సన్న బియ్యం మూడు కోట్ల పది లక్షల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సార్ధకమవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజురుకు గాను ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో అదనంగా 600 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ, మండలంలో 1028 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్మించిన మోడల్ ఇంటిని పరిశీలించాలని, 400-600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్ల నిర్మాణం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చూసేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని గృహ నిర్మాణం శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కేవలం రవాణా ఖర్చుతో ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తుందన్నారు. నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలలో జామ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తైలం శంకర్ ప్రసాద్, హౌసింగ్ డి. ఈ విటోభా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూగోనిపల్లెకి వారంరోజుల నుంచి నీళ్లు లేక అల్లాడుతున్న గ్రామప్రజలు

– గ్రామ సెక్రెటరీ నీళ్ల విషయంలో ఏమాత్రం సహకరించడం లేదు
– కిలోమీటర్ దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి
– వాన కాలంలో నీళ్లు రాకపోవడమేమిటి ఇంత దారుణమైన పరిస్థితి ఏ ప్రభుత్వంలో రాలేదు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 11: అలంపూర్ నియోజకవర్గ ఐజ మండలం ముగోనిపల్లె గ్రామములో గత వారం రోజుల నుండీ నీళ్లు రావడం లేదు. కిలోమీటర్ దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకోవడం జరుగుతుంది మా గ్రామ సెక్రెటరీ స్పందించడం లేదు ఊర్లో ఎవరిని అడగాలి అనేది కూడ అర్థం కాని పరిస్థితుల్లో ఉంది,ఊర్లో గ్రామ పెద్దలను అడిగితే మనమేం చేయగలం సెక్రెటరీ అడగండి అంటారు,ఊర్లో గ్రామ సర్పంచ్ పదవిలేనందుకు ఆయనను అడిగిన ఏమాత్రం ప్రయోజనం లేదు.మండల అధికారి ఎంపీడీవో,గద్వాల జిల్లా కలెక్టర్ బి,యం,సంతోష్ గ్రామ సెక్రెటరీ మీద చర్యలు తీసుకొని మా ఊరికి నీళ్లు వచ్చేతట్టు చూడాలని విజ్ఞప్తి చేస్తున్న గ్రామ ప్రజలు.

# భూభారతి చట్టం రైతులకు వరం

– జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు





దేవరకద్ర జూన్ 11 (ప్రజా జ్యోతి) భూభారతి చట్టం రైతులకు ఒక వరం లాంటిదని దానిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు అన్నారు. బుధవారము మండల పరిధిలోని మీనుగోనిపల్లె గ్రామంలో భూ భారతి పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. 2025 ద్వారా ఇకనుండి రైతులకు భూ సమస్యలు ఉండవని, గతంలో ఆఫీసులు చుట్టూ పరిస్థితి ఉండబోదని ఆయన తెలిపారు.ఈ భూభారతి చట్టం వల్ల అనేక సమస్యల పరిష్కారం దొరుకుతుందని ఆయన తెలియజేశారు. అలాగే మండల పరిధిలోని గూర కొండ గ్రామంలో భూ భారతి పై రెవెన్యూ అధికారులు సదస్సులు నిర్వహించారు. రైతుల నుండి వచ్చిన వినతి పత్రాలు స్వీకరించి సమస్య పరిష్కారం చేసినందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ కృష్ణయ్య, ఉప తాహసిల్దార్ దీపిక, ఎన్నికల అధికారిని స్వప్న, ఆర్ ఐ శరత్ నాయ క్, భక్త రాజు, నరేష్, సత్యం, పురుషోత్తం రెడ్డి, నరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, హుసేనప్ప, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలి

– నేటి బాలలే రేపటి పౌరులు – బాలల హక్కుల పరిరక్షణ కమిటీ





గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 11: గద్వాల నియోజకవర్గంలో గట్టు, కేటి దొడ్డి మండలాలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ నిర్వహించడంతో తల్లితండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు నిర్వహించిన గట్టు మండలంలోని మొత్తం 46 పాఠశాలలు మరియు కేటి దొడ్డి మండలంలోని 36 పాఠశాలలు ఉంటే అందులో ఉపాధ్యాయులు మాత్రం గట్టు మండలంలో 176 పోస్టులు శాంక్షన్ అయితే 142,పని చేస్తున్నారని అన్నారు,కె.టీ.దొడ్డి మండల్లోని16 ప్రభుత్వ పాఠశాలలకు107 శాంక్షన్ అయితే 100 ఉపాధ్యాయులు మాత్రమే భర్తీ చేశారని అని తెలిపారు,ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొత్తం కలిపి ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రం చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, ఆతుకూరి రెహమాన్,న వార్ పాషా, డి.శేఖర్ నాయుడు, గంజిపేట రాజు, కురవ పల్లయ్య,రాజు నాయుడు, ఆంజనేయులు, మద్దిలేటి, శ్రీ రాములు, ఎండి మాజ్, సామెలు, వెంకటేష్, కామేష్తదితరులు పాల్గొన్నారు.

# ఈవియం స్ట్రాంగ్ రూమ్ భద్రత పై నిరంతరం నిఘా

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూన్ 11 (ప్రజా జ్యోతి): ఈ.వి.యం స్ట్రాంగ్ రూమ్ భద్రత పై నిరంతరం నిఘా పెట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ.వి.యం స్ట్రాంగ్ రూమ్ నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం వనపర్తి పట్టణం ఆర్డీవో కార్యాలయ ఆవరణంలోని ఈ.వి.యం భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన స్ట్రాంగ్ రూమ్ భద్రతలో ఎంత మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు, హాజరు పట్టికను కలెక్టర్ పరిశీలించారు. ఈ.వి.ఎం స్ట్రాంగ్ రూమ్ పై సీసీ కెమెరాలతో నిరంతరం పోలీస్ నిఘా ఉంచాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, డిప్యూటీ తహసిల్దార్ నాగేందర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు వేణా చారి, కుమారస్వామి, జమీల్, పరమేశ్వర చారి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.




## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ

– ఉండవెల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శేఖర్



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 11: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం,ఉండవెల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా శేఖర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారించారు.

## సంజీవ్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాసులు



దేవరకద్ర జూన్ 11 (ప్రజా జ్యోతి) టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంజీవ్ ముదిరాజ్ ను నియమించినందుకు గాను బుధవారం టిపిసిసి రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ టీ సి శ్రీనివాసులు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ,పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు రైతు భరోసా ఇచ్చి, రుణమాఫీ చేయాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్




నాగర్ కర్నూల్ జూన్ 11 ( ప్రజా జ్యోతి ప్రతినిధి) రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని రైతు భరోసా తక్షణమే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆధ్వర్యంలో బుధవారం అచ్చంపేట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని కార్యాలయం సిబ్బంది శంకర్ కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి వర్ధన్ సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపనం చేస్తా ఉన్నారు రైతులందరికీ రైతు రుణమాఫీ చేసిన మని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో ఎక్కడ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు వర్షాకాలం ప్రారంభమవుతున్న నేటికీ రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో లేకుండా ఉన్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నది అన్నారు బ్యాంకుల ద్వారా రైతన్నకి రుణాలు ఇవ్వాల్సింది పోయి నేటికీ రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా రైతంగ సమస్యలు పరిష్కరించకపోతే ప్రజల్ని రైతులని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గం సైదులు సిపిఎం సీనియర్ నాయకులు బి రాములు శివకుమార్ జి పర్వతాలు వెంకటయ్య బక్కయ్య రైతులు పర్వతాలు తిరుపతయ్య వెంకటమ్మ రజిత లక్ష్మి సాగర్ రవి నాయక్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## దూప దీప నైవేధ్యాలకు నోచుకొని శ్రీ దేవల్ బాలాజీ దేవాలయం



గుండుమాల్ 11జూన్ 2025 ప్రతినిధి ( ప్రజా జ్యోతి). గుండుమాల్ శివారు లో వెలసిన శ్రీ దేవల్ బాలాజీ దేవాలయం యొక్క దూప దీప నైవేద్యా లకు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రావటం లేదు. కేవలం భక్తుల విరాళలతో ఆలయ మైంటెనెన్సు జరుగుతుంది అని ఆలయ అర్చకులు అయ్యావారి శ్రావణ చంద్ర ఒక ప్రకటన లో తెలిపారు.

# కేబుల్ ఆపరేటర్లు పోల్ టాక్స్‌ను వెంటనే రద్దు చేయాలి



**ఇండిపెండెంట్ రాష్ట్ర ఎంఎస్ఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు- వేషాల రమేష్ బాబు**

**భూపాల్ పల్లి టౌన్, ప్రజాజ్యోతి, జూన్ 11 :** తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకంగా పనిచేసిన ఎం.ఎస్.ఓ.లు కేబుల్ ఆపరేటర్ల పరిస్థితి నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చాక దీనస్థితికి చేరుతుందని ఇండిపెండెంట్ ఎమ్మెస్ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేషాల రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేబుల్ ఆపరేటర్ల సమస్యలపై బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో కేబుల్ ఆపరేటర్లతో కలిసి ఇండిపెండెంట్ ఎమ్మెస్ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ బాబు మీడియా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గత 30 ఏళ్లుగా ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించకున్న స్వయం కృషితో కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ప్రజలకు వినోదాన్ని అందించడంలో గాని అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలకు సంబంధించిన సమాచారం అందించడం లో కేబుల్ ఆపరేటర్లు ముందు వరుసలో ఉంటారన్నారు. ప్రస్తుత సమయంలో డిజిటల్ ప్లాట్ ఫామ్ లతో పోటీ పడడం కష్టం కష్టమవుతున్న తరుణంలో మూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు ఇప్పటికే నష్టాలలో నడుపుతున్న కేబుల్ టీవీ లపై ప్రభుత్వం; టీఎస్ ఎస్పీడీసీఎల్ ద్వారా పోల్ టాక్స్ పేరుతో వాడుతున్న కరెంటు పోల్ లను; లెక్కించి పోల్ టాక్స్ కట్టాలంటూ కేబుల్ టీవీ ఆపరేటర్ల పై అదనపు ఆర్థిక భారాన్ని మోపడం హేయమైనా చర్య; అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి తక్షణమే పోల్ టాక్స్ విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలంటూ ఇటీవల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి వినతి పత్రం అందజేశారు.. అలాగే భూపాలపల్లి విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్ కలిసి ఆపరేటర్ల సమస్యలను వివరించి వినతి పత్రం అందించారు.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేబుల్ టీవీ ఆపరేటర్లను కుటీర పరిశ్రమలు గా గుర్తించి వివిధ శాఖల ద్వారా రుణ సదుపాయం కల్పించి కేబుల్ టీవీ లను ప్రోత్సహించాలని కోరారు. అలాగే కేబుల్ ఆపరేటర్ల పోల్ టాక్స్ ను తక్షణమే రద్దు చేసి ఆపరేటర్ల జీవన మనుగడకు తోడ్పడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు బోట్ల రాజు ,ఓదెల సురేష్,నల్లవేని రాజు, నన్నపు సతీష్, ఒజ్జ ఐలయ్య. గట్టయ్య, దేవేందర్ లు పాల్గొన్నారు.

# జులై 9న జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి



**- లేబర్ కోడ్స్ రద్దు చేయాలి**
**- కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**
**- సిఐటియు మండల కార్యదర్శి దుండి వీరన్న**

**మరిపెడ, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** దేశంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగ డుతూ జులై 9న జరుగుతున్న కార్మికుల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని దుండి వీరన్న పిలుపుని చ్చారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో సిఐటి యు ఆఫీసులో సిఐటియు మరిపెడ మండల కమిటీ సమా వేశం కొండ ఉప్పల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశా నికి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కార్యదర్శి దుండి వీరన్నపాల్గొని వారు మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మికులు ఏళ్ల తరబడి కొట్లాడు ప్రాణాల సైతం త్యాగం చేసి సాధించు కున్న హక్కుల్ని కాలరాస్తూ బడా పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తు కార్మికులు సాధించుకున్న హక్కుల్ని రద్దుచేసి వాటి స్థానాన్ని లేబర్ కోర్స్ తీసుకొచ్చి కార్మికుల్ని ఆర్థికంగా అనాథలు చేస్తూ అప్పుల ఊబిలోకి నెట్ వేస్తూ బడా పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను అప్పనంగా దోచి పెట్టాలని ప్లాన్ ప్రకారమే హక్కులు రద్దుచేసి ఈ నాలుగు లేబర్ కోట్లను తీసుకువచ్చారని వారు అన్నారు తక్షణమే కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.స్కీం వర్కర్ల పేరుతో అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యల్ని పట్టించుకో కుండా వారికి కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం వారిచే వెట్టిచాకిరిచేయించుకుం టుందని వారు అన్నారు గ్రామపంచాయతీ మున్సిపాలిటీ ఇతర సేవా కార్మికులను కూడా తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రభుత్వ అవసరాల కోసం వాడుకుని వారికి కనీస అవసరాలను తీర్చే విధంగా వారికి వేతనాలు ఇవ్వట్లేదని వారు అన్నారు హమాలీ కార్మికులకు ఎన్నో సంవత్సరాల నుంచి సంక్షేమ బోర్డు కావాలని వారు ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తున్న ప్రభుత్వానికి తెలియపరుస్తున్న ప్రభుత్వానికి వారి పట్ల కనీస జాలి లేకుండా వారిని ఎట్టికి చాకిరికి గురి చేస్తున్నారని అని అన్నారు తక్షణమే కార్మిక సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం అడుగులు వేయాలని కార్మిక సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షములు మిలిటెంట్ పోరాటాలకు కార్మికులు సిద్ధమవుతారని వారు ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సురబోయిన బిక్షం గ్రామపంచాయతీ మండల నాయ కులు షేక్ జాన్మియా ఆటో వర్కర్స్ యూనియన్ మండల నాయకులు కాగిత రాంబాబు హమాలి వర్కర్స్ యూనియన్ మండల నాయకులు షర్టు సత్యం దాసరి దర్గయ్య బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు యాదగిరి పొడుపుగంటి వెంకన్న,జినక సైదులు, జామ్మూర్తి,ఆశా వర్కర్ సీనియర్ మండల నాయకురాలు సునీత, ఉపేంద్ర, ఆసియా, అంగన్వాడి వర్కర్ సీన నాయకురాలు సంపూర్ణ జ్యోతి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ గ్రామ సభలు

**తాసిల్దార్ శ్రీనివాస్**



**రాయపర్తి, జూన్ 11, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలోనిల రైతుల భూసమస్య లను పరిష్కరించడం కోసమే భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను మండలంలోని గ్రామాలలో నిర్వహిస్తున్నామని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోనిపోతిరెడ్డిపల్లి, కాట్రపల్లి గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ము లో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మరియు శ్రీనివాస్ రెడ్డి,డి.టి., కిరణ్ కుమారి సీనియర్ అసిస్టెంట్, ఎం ఆర్ ఐ చంద్రమోహన్, టి. సంధ్యా రాణి ఏ .అర్. ఇ జయంతి. లక్ష్మి అబిలాష్ పంచాయతీ కార్యదర్శి,లు మురళికృష్ణ, పద్మ, శిరీష, లు. ఎలయ్య, నర్సయ్య, అంకుస్ అర్. ఏ లు రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన మండలగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల బాలకృష్ణ



**రఘునాథపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ యూత్ అధ్యక్షులు, బిఆర్ఎస్ వార్డ్ మెంబర్ పిట్టల నరేందర్ గత కొద్దిరోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ ఈరోజు వేకువజామున 5 గంటలకు పరమపదించగా, నరేందర్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో అతని అంత్యక్రియల కోసం మరియు అతని కుటుంబ సభ్యులకు అండగా ఉండడం కోసం బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు మానవత్వంతో 52500వ00 (యాభై రెండు వెయ్యిల ఐదు వందల రూపాయలు) అతని భార్య శ్యామల మరియు పిల్లలు రామ్ చరణ్, సంజయ్‌లకు అందించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చింతల బాలకృష్ణ, గాదె సిద్దేశ్వర్, గాదె సుదర్శనం, పొన్నాల శ్రీశైలం, ఆకుల శ్రీనివాస్, తోట నరేష్, ఆరెల్ల శ్రీధర్, కొత్తపల్లి మోహన్, కండ్లకొల్ల రాజు, ఈరిశెట్టి రమేష్, గాదె హరినాథ్, డ్యాగల శ్రీశైలం, పుప్పాల ఆంజనేయులు, తాళ్లపల్లి భాస్కర్,ఈరిశెట్టి నాగరాజు, మద్దెల శ్రీశైలం, నేనావత్ యాకుబ్ మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేల పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం చేయడం వలన పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది

**- ప్రొఫెసర్ హారిక ఉద్యానవన విభాగం**

**రాయపర్తి జూన్ 11 ప్రజా జ్యోతి :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల, వరంగల్ వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హారిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ(ఉద్యాన విభాగం) నేల పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం చేయటం వలన పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా అధిక దిగుబడులు, ఆదయం పొంది భూమి సారాన్ని కూడా పెంచుకోవచ్చని సూచించారు. అలానే పంట మార్పిడి వల్ల కలిగే లాభాలు, పచ్చిరొట్ట ఎరువుల వాడకం విత్తనోత్పత్తి ద్వారా ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని సూచించారు. డా.జి.స్వాతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (విస్తరణ విభాగం) రైతులను రశీదులను భద్రపరుచుకోవటం వలన కలిగే లాభాలు, సాగు నీటి ఆదా చేసే పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి వివరించారు. కె. క్రాంతి కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి, మైలారం గ్రామం మాట్లాడుతూ పత్తిలో ఆశించే చీడపీడలు, ఎవరైనా బి.టి. 3 పత్తి వాడకూడదని, తే తమకు పిర్యాదు చేయాలని, అలానే శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి పద్ధతులను పాటించి మంచి దిగుబడులను పొందవచ్చ ని సూచించారు.

# ఊకల్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట

**- అంగన్వాడి కేంద్రాల్లోనే చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారం.**
**- అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి.**



**రాయపర్తి జూన్ 11 ప్రజా జ్యోతి :** అంగన్వాడి కేంద్రాలను తల్లిదండ్రులు, పిల్లల బంగారు భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థులకు ఆటపాటల ద్వారా అంగన్వాడి కేంద్రాలలో చదువు నేర్పించడం జరుగుతుందని, దీంతోపాటు వారి ఎదుగుదల కోసం మంచి పౌష్టికాహారం పాలు, గుడ్లు , ఆకుకూరలు, రక్తహీనత కోసం లభించే పదార్థాలు, అందించబడతాయని దీంతో పాటు బాలామృతం కూడా అందిస్తున్నామని, ఆటలు పాటల ద్వారా చక్కటి చదు వును అందిస్తున్నాం అనీ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని ఊకళ్ళు అంగన్వాడి కేంద్రంలో పెరిక వేడు సెక్టార్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆటపాటలతో పాటు బలపర్ధకమైన వివిధ ఆహార పదార్థాలు, ఎగ్.బిర్యానీ, అందచేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు శోభ రాణి, పద్మ, ఉమా వసంత ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులపై రైతులు అవగాహన పెంచుకోవాలి

**- విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాల పునర్ ప్రారంభంకు సిద్ధంగా ఉండాలి.**
**- ఎడ్యుకేషన్, హెల్త్,శానిటేషన్, న్యూట్రిషన్,లపై మిషన్ మూడ్‌లో పనిచేస్తున్న ప్రత్యేక అధికారులు - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**గూడూరు, జూన్ 11 ప్రజాజ్యోతి :** గ్రామ రెవన్యూ సదస్సులపై రైతులు అవగాహనా పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గూడూరు మండలంలోని మట్టేవాడ ఆశ్రమ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రం,రెవెన్యూ సదస్సును,ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025,రెవెన్యూ గ్రామసభలపై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను పక్కాగా వినియోగించుకోవాలన్నారు. వేసవి సెలవుల అనంతరం విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలు,పునర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో గత వారం రోజులుగా (మిషన్ మూడ్)యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక అధికారులు విద్యాసంస్థలు,అంగన్వాడి కేంద్రాల సానిటేషన్,పరిశుభ్రత విద్యుత్, ఫ్యాన్స్, టేబుల్స్, టాయిలెట్స్ క్లాస్ రూమ్స్,బ్లాక్ బోర్డ్,యూనిఫార్మ్,తదితర అన్ని సౌకర్యాలను సిద్ధం చేస్తూ ఒక పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వం సూచించిన ప్రకారము బడిబాట కార్యక్రమం వాడవాడల,గ్రామ గ్రామాన, నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధనలు, అందిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు పిల్లలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యాసంస్థలలో అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన బలవర్ధకమైన ఆహారాన్ని మధ్యాహ్నం భోజనంగా అల్పాహారంగా న్యూట్రిషన్ ఫుడ్ గా అందించడం ద్వారా ప్రభుత్వ సంస్థలలో హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక అధికారులు హెచ్ఎంలు, కాంప్లెక్స్ ఇన్చార్జులు,ప్రతి ఒక్కరు ఒక ఉద్యమం రూపంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ఉన్నారని చెప్పారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో విద్యాసంస్థలు,అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, తనిఖీలు నిర్వహించి ఎలాంటి జాప్యం లేకుండా ఏర్పాటులను చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారం అందిస్తూ పిల్లల యొక్క లెర్నింగ్ లెవెల్స్ శారీరక ఎదుగుదల మానసిక ఎదుగుదల తదితర (5) అంశాలపై దృష్టి పెట్టాలని అంగన్వాడి టీచర్స్ కు ఆదేశాలు జారీ చేశారు. క్లాస్ రూమ్స్ అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని,మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యను అందించాలనీ అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, సిడిపిఓలు నిలోఫర్ అజ్మీ,శిరీష,సంబంధిత విద్యాసంస్థలు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ఉన్నారు.

# జేష్ట పౌర్ణమి సందర్భంగా శ్రీ కృష్ణభగవాన్ పూజా సత్సంగం కార్యక్రమం

**- త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానంలో క్షర అక్షర పురుషోత్తమ వివరం తెలుసుకొని ఆచరించాలి..**
**- ప్రతి ఇందువు ఇంట్లో భగవద్గీత గ్రంథం ఉండాలి..**
**- ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి జూన్ 11 (ప్రజా జ్యోతి) :** త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యులు ఇందు శ్రీ శివ నారాయణ సింగ్ ఇందు శ్రీ రేవతి వరంగల్ పోచం మైదాన్ పరిధిలోని దేశాయిపేట స్వగృహంలో శ్రీకృష్ణుని పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ.. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి 101 దైవ గ్రంథాలు జ్ఞానము ప్రతి మానవుడు తెలుసుకొని దైవ జ్ఞాన్ని ఆచరించి ప్రతి మనిషికి చివరి గమ్యమైనటువంటి మోక్షాన్ని పొందాలని తెలియజేస్తూ దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుందని ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో శ్రీకృష్ణ భగవాన్ వారి పూజ సత్సంగం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల,గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం. బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. పూజ అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞానవేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, కమిటీ సభ్యులు, వెంకట్,రాకేష్, , సిద్ధార్థ, ఆశ్రిత, క్షేత్రజ్ఞ, రాణి, జ్యోతి, రేవతి, ప్రవంతి, శ్రీలత, తనూష, దివిజ, రిసాన్, మోక్షజ్ఞ, భక్తులు దైవజ్ఞాన శ్రీ కృష్ణ భగవాన్ పూజ సత్సంగ కార్యక్రమములో పాల్గొన్నారు.

# తిమ్మాపురం ఏమార్పిఎస్ గ్రామ అధ్యక్షుడిగా కొల్కనూరి ప్రశాంత్ మాదిగ

**- జులై 07న ఏమార్పిఎస్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించుకోవాలి..**
**- వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందె కార్తీక్ మాదిగ**



**సంగెం, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్ర ఎమార్పిఎస్ ఉద్యమం ఎస్సి ఎస్టీ బిసి మైనారిటీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను వివరించి జులై 07న ఏమార్పిఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుక సందర్భంగా జెండా ఆవిష్కరణను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించుకోవాలని వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందె కార్తీక్ మాదిగ పిలుపునిచ్చారు.అనంతరం తిమ్మాపురం ఏమార్పిఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కొలకనూరి ప్రశాంత్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా కొల్కనూరి యాకయ్య మాదిగ,అధికార ప్రతినిధిగా కాగితాల ప్రదీప్ మాదిగ,ఉపాధ్యక్షులుగా కొలకనూరి రాకేష్ మాదిగ,కొల్కనూరి మధు,కార్యదర్శి కలకొట్ల ప్రేమ్ కుమార్ మాదిగ,సందీప్ మాదిగ,సురేష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏమార్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్ల రాజశేఖర్ మాదిగ,ఎమ్ ఎస్ ఎఫ్,జిల్లా అధికార ప్రతినిధి సంగెం మండల ఇన్చార్జి మాసాని గోపాల్ మాదిగ, మండల ప్రధానకార్యదర్శి కోడూరి రాజు మాదిగ,ఇటుకల వీరస్వామి(బాబు),కట్టయ్య,మండల సలహాదారులు రవీందర్, కొలకనూరి పోషయ్య, రంగదాస్, భాస్కర్, రాజేందర్, స్వామి, రమేష్, రాములు, రాజు, ప్రభాస్, మహేందర్, వీరొల్ల క్రాంతి కిరణ్ కాగితాల రమేష్, జూపాక కుమారస్వామి, ఇటికాల యాకూబ్, ముక్కెర్ల రఘు, శ్రీనివాస్, వరకాల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు

# ఏమార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించాలి..!

**- ఎంఎస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి మండల ఇంచార్జీ మాసాని గోపాల్ మాదిగ**



**సంగెం,జూన్11(ప్రజాజ్యోతి) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలుగా %ఋ% రిజర్వేషన్ల వర్గీకరణ కోసం పోరాడి విజయాన్ని సాధించుకోవడం జరిగిందని,జులై07న ఏమార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎంఎస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి మండల ఇంచార్జీ మాసాని గోపాల్ మాదిగ పిలుపునిచ్చారు.బుధవారం రోజున మండల కేంద్రంలో ఏమార్పిఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా,ముఖ్య అతిథిగా ఏమేసేఫ్ జిల్లా అధికార ప్రతినిధి సంగెం మండల ఇంచార్జీ మాసాని గోపాల్ మాదిగ హాజరై మాట్లాడుతూ..దండోరా ఉద్యమం సమాజానికి అనేక రకాల ఆరోగ్య శ్రీ,వృద్ధుల వితంతువుల వికలాంగుల పెన్షన్ పెంపు,%ఋ,ఐఊ%అట్రాసిటీ పరిరక్షించుకోవడం,మహిళల పై హత్యలు అత్యాచారాలు జరుగుతుంటే అందుకొరకై ఉద్యమం చేసి 39 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడం కొరకై కృషి చేయడం,తెల్ల రేషన్ కార్డు బియ్యం కోటా పెంపు ఇలా అనేక సంక్షేమ పథకాలు దండోరా ఉద్యమం సమాజానికి అందించిన సేవలు ఉన్నాయని స్పష్టం చేయడం జరిగింది. జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నిర్మాణం చేసి మాదిగల ఆత్మ గౌరవ ప్రతీక అయిన దండోరా జెండాను సబ్బండ వర్గాల ప్రజలతో ప్రతి గ్రామంలో ఎగురవేసి ఘనంగా వేడుకను నిర్వహించుకోనీ జాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాషీపాక రాంజ్యోతి మాదిగ,కట్ల అశోక్ మాదిగ,పరికి ఏలియా మాదిగ,మెట్టుపెల్లి ఏలియా,ప్రసాద్ ,తిమ్మాపురం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసు ఎత్తివేయాలి..



**- భూపాలపల్లిలో జర్నలిస్టుల నిరసన**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 11 :** జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సామంతుల శ్యామ్, తడుక సుధాకర్ లు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనతో ఏటువంటి సంబంధంలేని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలు ప్రచురిస్తే ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు ఫిర్యాదు ఇచ్చి, అక్రమంగా ఎడిటర్ పై కేసులు పెట్టారన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కటం ఏమిటని మీడియా సభ్యులు మండిపడ్డారు. తక్షణమే జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పోతరాజు రవిభాస్కర్, చెరుకు సుధాకర్, సర్వేశ్వర్, తిక్క ప్రవీణ్, క్యాతం మహేందర్, విజయ్, మారపెల్లి చంద్రమౌళి, వెంకన్న, అంబాల సంపత్, రాజు, వెంకన్న, మోహన్, సమ్మయ్య, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కేకే బ్రదర్స్



**మరిపెడ, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా నియమించబడిన డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ ను బుధవారం కేకే కన్స్ట్రక్షన్స్ అధినేతలు (కేకే బ్రదర్స్) డాక్టర్ ఖలీల్,డాక్టర్ ఖాదర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చంతో శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకులు లంబాడ ప్రజల ఆకాంక్షల ప్రతీక,డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు గుండె చప్పుడు అయినా జాటోత్ రామచంద్రునాయక్ కాంగ్రెస్ అధిష్టానం డిప్యూటీ స్పీకర్ గా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు.

# రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పనిచేయాలి



**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు**

**రాయపర్తి జూన్ 11 ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం, మైలారం గ్రామంలో బుధవారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కలిసి పనిచేయాలని, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహిం చిన మైలారం గ్రామ ఎంపీటీసీ కోఆర్డినేటర్ ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా సమావేశమును ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, కోరినట్లు మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తెలిపారు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత పార్టీ కార్యకర్తలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, జిల్లా నాయకులు ఉల్లెంగల యాదగిరిమండల ముఖ్య నాయకులు,స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే అని ఓర్వలేకే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు

తుంగతుర్తి, జూన్ 11,(ప్రజా జ్యోతి):
దళితుడైన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ను చూసి ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గంలో నిత్యం ప్రజా సమస్యల కొరకు, తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఎమ్మెల్యే మందుల సామెల్ ను బ్లాక్ మెయిల్ చేయాలని కొంతమంది కుట్రలు కొనసాగిస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక ఎడిటింగ్ వీడియో మార్ఫింగ్ చేసి, ప్రజాదరణ చూరగొంటున్న ప్రజాభిమాని, మచ్చలేని మహా నాయకునిపై కుట్రబుద్ధితో ప్రజలలో అభాసపాలు చేయాలనే వక్రబుద్ధితో దొంగ వీడియోలు సృష్టించారని తెలిపారు.



తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి 40 సంవత్సరాలుగా ప్రజాసేవే లక్ష్యంగా తెలంగాణ తల్లి తండ్లాటను చూసి, తెలంగాణ ప్రజల బానిస సంకెళ్లు తెంచడానికి, స్వరాష్ట్ర సాధన కొరకు ముందుండి కలబడి నిలబడి పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించడం కొరకు నిస్వార్థంగా నిజాయితీగా పనిచేసిన దళిత బిడ్డ మన ఎమ్మెల్యే మందుల సామెల్ అని కొనియాడారు. కల్పిత వీడియోలు సృష్టించడం కాదు ఎమ్మెల్యే ఎక్కడ అవినీతి చేసినారో కుట్ర దారులు నిరూపించాలని దానికి బహిరంగ చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. ప్రత్యర్థులు కుట్ర దారులు, ఎవరైనా నమ్మకద్రోహులు ఉంటే ఎన్ని కుట్రలు చేసిన ఎమ్మెల్యే ను ప్రజలలో అబాసు పాలు చేయాలని కోటి ప్రయత్నాలు చేసినా ప్రజల మనిషి సామెల్ ను ఏమీ చేయలేరని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో పొల్లు పొల్లు పొట్టు పొట్టు గా రాష్ట్రంలోని కనివిని ఎరగని రీతిలో 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన ప్రజా నాయకుడిపై నిందలు వేస్తున్న వ్యక్తులు ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి కొరకు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక దళిత ఎమ్మెల్యే గా, ప్రజా ఉద్యమ నాయకుడిగా పేరు ప్రతిష్టలు గావించబడి రాష్ట్ర రాజకీయాలలో ఉక్కు క్రమశిక్షణ కలిగిన,ఒక కమిటి మెంట్ గల వ్యక్తి మన ఎమ్మెల్యే అని కొనియాడారు. దేశంలో, రాష్ట్రంలో లిక్కర్ మాఫియాలో కోట్లాది రూపాయలు తీసుకొని జైలల్లో మగ్గిన ఎంతోమంది అవినీతి తిమింగలాలను విమర్శించలేక నిజాయితీకి నిలువుటద్దం అయిన ఎమ్మెల్యే వైన్స్ షాపుల చందాలు అడిగినట్లుగా ఎడిటింగ్ వీడియోను చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.తుంగతుర్తి ప్రాంత అభివృద్ధి ప్రదాత, దళిత బిడ్డ, ప్రజాభిమానిపై ఇకనుండి ఎలాంటి కుట్రపూరితపు అసత్యపు ఆరోపణలు చేసిన వారు ప్రజాక్షేత్రం సునామీలో కొట్టుకపోవడం తప్పదని హెచ్చరించారు.

## కేజిబివిలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నిడమనూరు,జూన్ 11(ప్రజాజ్యోతి)ః
నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూర్భిగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో




ఇంగ్లీష్ మీడియంలో తాత్కాలిక పద్ధతిలో విద్యాబోధన చేసేందుకు మహిళా అభ్యర్థుల నుంచి బుధవారం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎల్ . వెంకన్న , స్పెషల్ ఆఫీసర్ పద్మారాణి లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిడమనూరు కస్తూర్భిగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు-1, ఇంగ్లీష్-1, ఫిజిక్స్-1, కెమిస్ట్రీ-1, బోటని-1, జువాలజీ-1, మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ -(ఎంఎల్ టి) సంబంధిత సబ్జెక్టులో పీజీ,బీఈడి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు 16వ తేదీ లోగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెం .7981086396కు సంప్రదిం చాలని కోరారు.

## నాడైనా.. నేడైనా కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం

### కేబినెట్ విస్తరణతో మరోసారి రుజువైంది

### ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

తుంగతుర్తి, జూన్ 11,(ప్రజా జ్యోతి):
నాడైనా.. నేడైనా.. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని, ఇటీవల జరిగిన క్యాబినెట్ విస్తరణతో మరోసారి రుజువైందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్ అన్నారు. మంత్రివర్గంలో బడుగు బలహీన వర్గాలకు చోటు కల్పించిన సందర్భంగా



యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ... కుల గణన చేస్తే ఏం లాభం అని ప్రశ్నించిన వాళ్లందరికీ మంత్రివర్గ విస్తరణ సరైన సమాధానంగా నిలిచిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అద్దం పడుతుందని పేర్కొన్నారు. కులగన చేస్తే బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లభిస్తుందో తెలంగాణలో రుజువవుతుందని తెలిపారు. జనాభా దమాష ప్రకారం ఎవరి వాట వారికి దక్కాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంకల్పంలో భాగంగానే ఈసారి మంత్రివర్గ విస్తరణలో బడుగులకు పదవులు లభించాయన్నారు. కులగలను చేస్తే ఎస్సీ బీసీలకు ఎలాంటి రాజకీయ ఇతర ప్రాధాన్యాలు చేకూర్తాయని విషయంలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వదిన కాంగ్రెస్ జిల్లా ఎలిమినేటి అభినయ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్,యువజన నాయకులు శిగ నజీర్, ఎల్లేష్, సందీప్, వంశీ, శివ, రేగటి సాయి, లోకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట ...అంగన్వాడి బాట

నిడమనూరు, జూన్ 11(ప్రజాజ్యోతి)ః
అమ్మమాట - అంగన్వాడి బాట నిడమనురు -5వ అంగన్వాడీ కేంద్రం వద్ద అనే కార్యక్రమం నిర్వహించారు.అమ్మమాట - అంగన్వాడి బాట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనుముల సిడిపివో ఉ దయశ్రీ,ఏసిడిపివో సువర్ణ లు హాజరైయ్యారు. అమ్మమాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నిడమనురు -5వ అంగన్వాడీ కేంద్రంలో తల్లులు , పిల్లలు అమ్మ మాట ...అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు . అదేవిధంగా ప్రీస్కూల్ పిల్లల ఇంటికి వెళ్లి అంగన్వాడి స్కూల్ కి పంపించాలని తల్లులు గృహ సందర్శన చేయడం జరిగింది. ఈసందర్భంగా అనుముల సిడిపివో ఉదయశ్రీ,ఏసిడిపివో సువర్ణ లు మాట్లాడుతు అంగన్వాడికి వచ్చే ఫ్రీ స్కూల్ పిల్లలకు 30 రకాల కథల పుస్తకాలు,సిలబస్ 3o 4o పిల్లల ఇంటికి వెళ్లి తల్లులకు పిల్లలను అంగన్వాడి స్కూలుకు పంపించాలని వారిని కోరారు.
ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సైదా బేగం,అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి,సునీత ,అలివేలు,తల్లులు ,పిల్లలు, పాల్గొన్నారు.






## వానకాలం పంటలకు రైతులు యాజమాన్య మెలుకువలు పాటించాలి

తుంగతుర్తి, జూన్ 11, (ప్రజా జ్యోతి):
ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పంటలకు యాజమాన్య మెలుకువలు పాటించి అధిక దిగుబడి సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం గడ్డి పెల్లి శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ నరేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో భారత ప్రభుత్వం మే 29 నుండి జూన్ 12 వరకు వికసిత్ కృషి సంకల్ప్ అబియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త మరియు వ్యవసాయ అధికారులు, వానాకాలం పంటలకు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు ప్రభుత్వ సబ్సిడీలు మొదలగు అంశాల గురించి రైతులకు వివరించారు. వరి, పత్తి, మిరప, ఆయిల్ పామ్, కూరగాయలు మొదలైన పంటల సాగు లో నూతన యాజమాన్య మెలుకువలు వివరిం చారు. అనంతరం భారత జాతీయ వరి పరిశోధన సంస్థ, శాస్త్రవేత్త డా.గోపినాథ్ వరి లో నేరుగా విత్తనాలు నాటే విధానం, భూసార పరీక్షలు చెయ్యే విధానం సాగు లో నూతన యాజమాన్య మెలుకువలు వివరిం చారు.
శ్రీ.అశోక్ పామాయిల్ పంట యాజమాన్యం, వివిధ హార్టికల్చర్ రాయితీ పథకాల (డ్రిప్, స్పింక్లర్, పండ్ల తోటల సాగు, మల్చింగ్, పందిరి కూరగాయల సాగు ను వివరించారు. శ్రీమతి సుగంధి హెూమ్ సైంటిస్ట్, మహిళా కు కుట్టు మిషన్, పుట్టగొడుగుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల గురించీ తెలియజేయడంతోపాటు వ్యవసాయ విస్తరణ అధికారి వ్యవసాయ శాఖ సబ్సిడీ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి మహిత తో పాటు రైతులు పాల్గొన్నారు.



## రజక,నాయి బ్రాహ్మణ ల ఉచిత కరెంటు బిల్లులును ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

### సంక్షేమపథకాల అమలు కోసం జూన్ 17న రజకుల మహా ధర్నా

### మహాధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య

హుజూర్ నగర్ జూన్ 11 (ప్రజా జ్యోతి):
రజక,నాయి బ్రాహ్మణ ల ఉచిత విద్యుత్తు పథకం పెండింగ్ కరెంటు బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలనీ తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్ చేశారు.బుధవారం హుజూర్ నగర్ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని జూన్ 17 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రజక వృత్తిదారుల ధర్నా కరపత్రను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ బకాయి కరెంటు బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించి కరెంట్లోళ్ళ వేధింపులను ఆపివేయాలని కోరారు.ఈ పథకాన్ని కేటగిరీ ఎల్ టి -2 నుండి ఎల్ టి -4 కేటగిరీకి మార్చాలని మోడ్రన్ దోభీఘాట్లు నిర్మించాలని ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు జీ.వో నెం. 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా సుమారు 1,12,586 మందికి పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. . కానీ గత సంవత్సర కాలంగా ఉచిత విద్యుత్తు పథకానికి రజకులకు రూ.187 కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ.43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ను ప్రభుత్వం విద్యుత్ శాఖకు సకాలంలో చెల్లించటం లేదు. అట్టి పెండింగ్ బిల్లులు వేలాదిగా పెరిగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో తక్షణమే బిల్లులు చెల్లించాలని తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారు.పలు చోట్ల కనెక్షన్లు కూడా కట్ చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు.ఒక్కొక్క వృత్తిదారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు బిల్లులు పెండింగులో ఉన్నాయి. వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించి (జీరో) బిల్లు అయ్యే విధంగా చేయాలని కోరారు. జూన్ 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరుగు మహాధర్నాకు రజక కులస్తులంతా పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ కోరుట్ల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు సట్టు శ్రీనివాస్, హుజూర్నగర్ పట్టణ లాండ్రీ అసోసియేషన్ అధ్యక్షులు ఇందిరాల నరసయ్య, ఉపాధ్యక్షులు అలవాల అంజి, ప్రధాన కార్యదర్శి ఇందిరాల రాంబాబు, అలవాల ఉపేందర్, ఇందిరల పిచ్చయ్య సహాయ కార్యదర్శి, నరసింహారావు కోశాధికారి, చిలకరాజు సైదులు, పూసపాటి నరసింహారావు, పగిళ్ల నారాయణ, దుగ్గి నరసింహారావు, కోరుట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## అస్తవ్యస్తంగా బ్రిడ్జి నిర్మాణ పనులు..

### -ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్, అధికారులు

### -బ్రిడ్జి నిర్మాణ పనుల వద్ద ఆందోళన చెప్పటిన కాలనీ వాసులు

హుజూర్ నగర్ జూన్ 11 (ప్రజా జ్యోతి):
పట్టణంలోని గోవిందాపురం కాలని నందు రెండు కోట్ల తో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు కాంట్రాక్టర్ అధికారులు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని కాంగ్రెస్ ఉ పాధ్యక్షులు గొట్టముక్కల రాములు అన్నారు. బుధవారం హుజూర్నగర్ లోని గోవిందపురం బ్రిడ్జి వద్ద నిర్మాణ పనులను నిరసిస్తూ ఆందోళన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ పట్టణ ప్రజల కోసం రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తే బ్రిడ్జి పనులను డిజైన్ మార్చి పనులు చేస్తున్నారని విమర్శించారు.సైడ్ వాల్స్ నిర్మాణమును గతంలో ఇచ్చిన నిబంధనల మేరకు కాకుండా మోడల్ మార్చాలని దానివల్ల భారీ వర్దల సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. పట్టణంలోని గోవిందాపురంలో సుమారు మూడువేల మంది ప్రజలు ఉండగా వారి సౌకర్యార్థం మంత్రి ఉత్తం రెండు కోట్లు నిధులు కేటాయించి బ్రిడ్జి పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. పబ్లిక్ హెల్త్ అధికారులు మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్ కలిసి బ్రిడ్జి వాల్స్ పనులను మార్చివేశారని విమర్శించారు. భారీ వరదల సమయంలో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా సైడ్ వాల్స్ రోడ్డు పక్కన నుండి నిర్మించాలన్నారు. పూర్తి నాణ్యత ప్రమాణాలతో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉండేటి బాబు, బండి భాస్కర్, దాసరి శ్రీనివాస్ వీరస్వామి, చిట్టి మల్ల మట్టయ్య, భాస్కర్, చిలక బత్తిని అలివేలు, మంగమ్మ, మర్సకట్ల దాసు, గంపల కొండలు,గంపల కొండలు దాసరి వెంకట నర్సు పాప బత్తిని కృష్ణ, అన్నమ్మ పాల్గొన్నారు.



## దళిత ఎమ్మెల్యే పై విషం చిమ్ముతూ... దిగజారుతున్న సోషల్ మీడియా

### ఎమ్మెల్యే ను విమర్శిస్తే రాజకీయ కాల గర్భంలో కలిసిపోవడం ఖాయం

తుంగతుర్తి, జూన్ 11,(ప్రజా జ్యోతి):
ఏళ్లుగా వెనుకబడ్డ తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తున్న తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ పై సోషల్ మీడియా వేదికగా కొంతమంది స్వార్థపరులు విషం చెబుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకునే ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేసిన వారు రానున్న రోజుల్లో రాజకీయ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని అన్నారు. దళిత ఎమ్మెల్యే ఆత్మాభిమానం మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అన్నారు. ఆకాశం పై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల ఆదరణ చూరగొంటున్న ఎమ్మెల్యే పై కొందరు కావాలని ఎడిటింగ్ వీడియో మార్కింగ్ చేసి దళిత ఎమ్మెల్యే పై కుట్ర బుద్ధితో ప్రజలలో అభాస పాలు చేయాలని వక్ర బుద్ధితో దొంగ వీడియోలు సృష్టించాలని తెలిపారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా మందుల సామెల్ వెనుక నియోజకవర్గం ప్రజలు ఉన్నారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.



## ఏ రంగంలో అభివృద్ధి సాధించాలన్నా... చదువు, నిరంతర శిక్షణే ముఖ్యం

### – డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ,జూన్ 11, ( ప్రజాజ్యోతి ):
విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని చదువు, నిరంతర శిక్షణ తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని మిర్యాలగూడ డిఎస్పి




కె.రాజశేఖరరాజుఅన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ లోటస్ స్కూల్ లో నెల రోజులు విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన ఉచిత వేసవి శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్ల, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ప్రకటించగానే కొంతమంది జల్సాలకు, ప్రయాణాలకు సమయం కేటాయించకుండా శిబిరంలో నెల రోజులు గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, చేతి రాత,కంప్యూటర్ అంశాలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. తొలుత విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, డిక్షనరీలు, ఎగ్జామ్ ప్యాడ్లను డిఎస్పి రాజశేఖర్ రాజు అంద జేశారు. మే 10 నుండి జూన్ 10 వరకు ఉచిత శిక్షణ అందించామని ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ ముఫ్తీ ఉమర్ అఖిల్ ఖాస్మీ తెలిపారు.ఈ కార్యక్రమంలో లోటస్ స్కూలు చైర్మన్ వరప్రసాద్, సమ్మర్ క్యాంపు డైరెక్టర్ ఎజాజ్ హష్మీ, గణిత బోధకులు ఎండీ.హాఫీజ్, జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్,ఎండి.అస్లామ్, ఎండి.రఫియుద్దీన్, టీచర్లు ఫౌజియా,లూసిడా, నాజియా లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వే

తూర్కపల్లి మండలం, జూన్ 11(ప్రజా జ్యోతి)
తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గజిటెడ్ అధికారులతో రెండవ రోజు బుధవారం ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అన్నిటిని పారదర్శకంగా గెజిటెడ్ అధికారులు రీ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను



అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. దేశ్యా నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, భువనగిరి ఎంపీఓ దినకర్ ,గుండాల ఎంపిఓ సలీం, రాజాపేట ఎంపీఓ ఆవుల కిషన్ , మోత్కూర్ ఎంపీఓ జనార్దన్ రెడ్డి, అడ్డగూడూరు ఎంపీఓ హేమలత, ఆలేరు ఎంపీఓ అనురాధ, మోట కొండూరు ఎంపీఓ చంద్రశేఖర్, బొమ్మలరామారం సూపరిండెంట్ జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ఆత్మకూర్ సూపరిండెంట్ లోకేశ్వర్ రెడ్డి, బీబీనగర్ సూపరిండెంట్ హరి శివకుమార్,పంచాయతీ కార్యదర్శులు శైలజ, రమాదేవి, అనురాధ, సుప్రజ, స్వరూప, రోజా జ్యోతి, సాయి ,నవీన్, వెంకటేష్ ,మణి ప్రసాద్, బాలరాజు, సందీప్ రెడ్డి, రామ్ చందర్ చంద్రమౌళి, నరసింహ, రామ్ నాయక్, అరుణ్, కారోబార్ పలుగుల ప్రశాంతి పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి, జూన్,11(ప్రజా జ్యోతి):
మండల కేంద్రానికి చెందిన కర్నాటి సత్తయ్య ఇటీవలే మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ ఉ పాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఆర్థిక సహాయం సత్తయ్య కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ వస్త్ర వ్యాపారి కర్నాటి నాగరాజు, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు కర్నాటి మహాత్మ, టి యు డబ్ల్యూ జె మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు డు కామిశెట్టి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు ఎదుల్ల రాములు, గాదేపాక రమేష్,కామనబోయిన యాదయ్య, పూల శంకర్, పూల దయాకర్, బచ్చనబోయిన బిక్షం తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ గిరిజా షెట్కార్ నియామకం



**బీర్కూర్ ,బాన్సువాడ ఆర్ సి జూన్ 11 (ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏ ఐ సి సి, నేషనల్ స్పోక్ పర్సన్ డాక్టర్,శ్రీ గిరిజా షెట్కార్ కు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్ ఆమెను వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భగా అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ గిరిజా షెట్కార్ జాతీయ సామాజిక మాధ్యమాలలో, జాతీయ ప్రసార సాధనాలలో ప్రత్యర్థి పార్టీలపై వారి అసత్య ప్రచారాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముచ్చెమటలు పట్టిస్తూ.. రాహుల్ గాంధీ టీమ్ లో సభ్యులుగా ఉన్నారన్నారు. అయితే గిరిజా షెట్కార్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ కూతురని, వృత్తి పట్ల చిన్న పిల్లల డాక్టర్ గా ఎక్కువ సమయం తన తండ్రి సురేష్ కుమార్ షెట్కార్ అడుగు జాడల్లో నడుస్తూ చాలా మందికి తన వంతు ఆర్థిక, ఉచిత వైద్య సహాయం అందిస్తున్నారన్నారు. వారు పార్టీకి, సమాజానికి చేస్తున్నటువంటి సేవలను గుర్తించిన అధిష్టానం ఆమెను టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించిడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఫిట్నెస్ లేని ప్రైవేట్ బస్సులను ఆర్టిఏ సీజ్ చేయాలి !

**- ఏఐఎస్‌బిఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్!**






**బాన్సువాడ జూన్ 11 ( ప్రజా జ్యోతి )ఆర్ సి** రేపే తెరుచుకొనున్న పాఠశాలలు...ఇంకా పూర్తికానీ కొన్ని ప్రైవెట్ స్కూల్ పిట్ నెస్ బస్సులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : ఉమ్మడి జిల్లాలోని వేసవి సెలవుల కారణంగా పాఠశాలలు మూత పడగా ప్రైవెట్ స్కూల్ బస్సులు ఎక్కడికక్కడే ఉండిపోయాయి, మరి కొన్ని శుభాకార్యలకు, విహారాయత్రాలకు ప్రైవెట్ స్కూల్ బస్సులనూ అద్దెలకు ఇవ్వడంతో తాజాగా అవి కూడా పిట్నెస్ సమస్యలకు తలెత్తాయని ఎ ఐ ఎస్ బి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నేల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రైవెట్ స్కూల్ బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించిన తర్వాతే (%=.ు.ూా%) అధికారులు రోడ్డుపైకి అనుమతించలని,చాలా రోజులగా బస్సులనూ నడపకపోవడంతో ప్రమాదలకు గురయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.ఇకపై ప్రైవెట్ స్కూల్ కు చెందిన అర్హత సామర్థ్యం,డొక్కు బస్సులు రోడ్డెకితే (%=.ు.ూా%) అధికారులు వెంటనే ఆ బస్సులను సిజ్ చేయాలనీ ఆయన పేర్కొన్నారు.రేపే తెరుచుకొనున్న పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో (%=.ు.ూా%) రవాణా శాఖ అధికారులు ప్రైవెట్ స్కూల్,కళాశాలల యాజమాన్యలతో బస్సుల పిట్నెస్ వెంటనే చే య ుం చ ు కొ వా ల ని అవగహన కల్పించాలని ఆయన అధికారులను కోరారు...

**ఈ నిబంధనలు తప్పనిసరి**

ప్రైవెట్ స్కూల్ బస్సులకు తప్పనిసరిగా పసుపు రంగు వేయించడంతో పాటు నాలుగు వైపుల స్కూల్ పేరు ఫోన్ నెంబర్ కనిపించే విధంగా ఉండాలి.డ్రైవర్ కు ఐదు ఏళ్ల సీనియర్టీతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.డ్రైవర్ వివరాలను జిల్లా రవాణా అధికారులకు తెలియజేయాలి.బస్సు క్లినర్లు కొత్త వ్యక్తులు స్కూల్ బస్సులను నడుపారాదు.బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఏయిడ్ బాక్స్ తో పాటు శానిటైజర్ అందుబాటులో ఉంచాలి.బస్సులో డ్రైవర్ కు కనపడేలా ఇరువైపులా అద్దాలు,ఎమర్జెన్సీ డోర్ ఉంచాలి.బస్సుల డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో హేల్త్ ధ్రువీకరణ పత్రాన్ని అందించాలి.అగ్ని ప్రమాదాలు సంబావించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫైర్ ఎక్సిటింగ్ విషర్ లు ఉంచాలన్నారు.

## అమ్మ మాట, అంగన్వాడి బాట..!

**- సూపర్వైజర్ జ్యోతి**







**రామారెడ్డి జూన్ 11 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నీ అంగన్వాడి కేంద్రాలలో బుధవారం అమ్మ మాట..! అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రతి సెంటర్లలో చిన్నారులు అంగన్వాడి,బడిలో చేరాలని చిన్నారులకు వారి తల్లిదండ్రులకు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సరికొత్త విద్యా విధానం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం చిన్న పిల్లలకు. ఎగ్ బిరియాని అందించాలని సదుద్దేశంతో అంగన్వాడి పిల్లలకు రుచికరమైన ఎగ్ బిర్యాని తయారు చేసి వండి పెట్టడం జరిగింది. అదేవిధంగా 158 రకాల వస్తువులను చిన్నారులు ఆడుకోవడానికి ఆట వస్తువులతో స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. వాటి ద్వారా చిన్న పిల్లలకు నైపుణ్యాన్ని సృజనాత్మకతను చదువుపై శ్రద్ధ కలిగించేందుకు ప్రభుత్వం అమ్మమాట.. అంగన్‌వాడీ బాట అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం పై సూపర్వైజర్ జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా

**సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ..!**

చిన్నారులు అంగన్‌వాడీ బడిలో చేరాలని వారికి స్వాగతం పలుకుతూ వారి పరిధిలోని కేంద్రలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ప్రతి సెంటర్ యొక్క అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు ఇంద్ర, కమల, అనసూయ, సుజాత, మాధవి, శోభ, సుధారాణి, గాలవ్వ, అంజమ్మ, మంగమ్మ, ప్రతి అంగన్వాడి సెంటర్ల హెల్పర్లు, చిన్నపిల్లలు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శానిటరీ వర్కర్లతో సమావేశం



**రామారెడ్డి జూన్ 11 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమన్నీ బుధవారం నిర్వహించడం జరిగింది. ప్రతి స్కూల్ లో శానిటరీ వర్కర్స్ ప్రతిరోజూ రెండు సార్లు టాయిలెట్స్, క్లీన్ చెయ్యాలి అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ రావు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాలు, శానిటరీ వర్కర్స్, సి ఆర్ పి లు మహమూద్, సురేఖ, యుగంధర్, పవిత్ర, సృజన, మౌనిక పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

సూపర్వైజర్ సుమలత!








**బీర్కూర్ (ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ** బీర్కూర్ మండల కేంద్రంలో 1 అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా సెల్ఫీ కార్నర్, నిర్వహించారు అంగన్వాడీ పిల్లలు, తల్లుల తో ర్యాలీ, 3ంపిల్లల గృహసందర్శన %జ% అంగన్వాడీ కేంద్రం లో ఎగ్ బిర్యానీ ఈ రోజు నుండి ప్రారంభం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం లో సీడీపీఓ సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్ పంచాయతీ సెక్రటరీ పాల్గన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 11.** బుధవారం బాన్సువాడ లోని సంగమేశ్వర కాలని అంగన్వాడి కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది,నూతనంగా నమోదైన పిల్లలను కేంద్రమునకు ఆహ్వానించడం సెల్ఫ్ విత్ అంగన్వాడి సెంటర్ పేరుతో సెల్ఫీ కార్నర్ పెట్టడం జరిగింది ప్రీస్కూల్ పిల్లలకు గర్భిణీ , బాలింతల కు ఎగ్ బిర్యానీ పెట్టడం ప్రైవేటు స్కూల్ కు ధీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించం జరుగుతుందని పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది, అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఆట సామాగ్రిని బోధన పరికరాలను ప్రీస్కూల్ కిట్ ను పంపిణీ చేయడం జరిగింది ప్రతి అంగన్వాడి కేంద్రాలలో బడి గంట బెల్ పెట్టడం జరుగుతుంది తెలిపారు.

## భూముల ప్రయోజనం కోసమే భూభారతి చట్టం




**ఆర్మూర్ జూన్ 11 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా రైతుల భూముల ప్రయోజనం కోసంభూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. గతంలో భూములు ఉండి పాస్ పుస్తకంలో నమోదు కానివి అలాగే ప్రభుత్వ భూములు కొనుగోలు చేసిన పాసుబుక్కులో ఎక్కించుకోలేని వారికి సాదా బైనామాలతో కొన్నవారికి రైతులు భూముల విషయాలలో ఇబ్బంది పడకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టమే ఈ భూభారతి ప్రతి ఒక రైతు మీ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుని మీ సమస్యను పరిష్కరించుకోవాలని రెవెన్యూ డిప్యూటీ ఎమ్మార్వో మల్లెల సుజాత, రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆమె అన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ బంటు మహిపాల్, పంచాయతీ కార్యదర్శి సుకన్య, మాజీ సర్పంచులు బండమీది గంగాధర్, మూగ ప్రభాకర్, మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, రెవెన్యూ అధికారులు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఆ కాలనీలో ఏం జరుగుతోంది .. ప్రభుత్వ స్థలం బోర్డు ఎక్కడ?

- ఒక ఎకరం ఏడు గంటల ప్రభుత్వ భూమి గాయబ్?
- ఏడి సర్వే చేసిన రికార్డులు భద్రంగా ఉన్నాయా?
- జిడిపిఎస్ యంత్రంతో సర్వే చేసి పాయింట్లు గుర్తించిన అధికారులు
- ప్రభుత్వ స్థలం తేలే వరకు నిర్మాణాలు బంద్
- నిర్మాణదారులకు నోటీసులు జారీ











**ఆర్మూర్, జూన్ 12 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ ఆ కాలనీలో ఏం జరుగుతోంది చెరువు స్థలంలో గత ఎమ్మార్వో ప్రభుత్వ అధికారులు కలిసి ఏడి సర్వేయర్ ద్వారా సర్వే చేసి ప్రభుత్వానికి సంబంధించిన సర్వేనెంబర్ 202 లో ఒకే ఎకరం ఏడు గుంటల ప్రభుత్వ స్థలానికి హద్దులు గుర్తించి ఇది ప్రభుత్వ స్థలం అని ఆక్కడ ఒక పెద్ద బోర్డును ఏర్పాటు చేశారు.దానికి పక్కనే ఉన్నపట్టాసర్వే నెంబర్లు199,200, లో 43 గుంటల అంటే ఒక ఎకరం మూడున్నర గంటల భూమి పట్టాదార్ కు చెందినది ఈ స్థలాన్ని ప్లాట్లు గామార్చి విక్రయించారు.కొనుగోలు చేసిన యజమానులు ఇల్ల నిర్మాణం చేయడానికి ఒక బిల్డర్ ను ఆశ్రయించినట్లు తెలిసింది మున్సిపాలిటీ నుండి ఒకేసారి 24 ఇళ్లకు అనుమతులు రాగానే ఆగమేగల మీద పనులను మొదలుపెట్టారు. అంతా హడావిడిగా పనులు మొదలుపెట్టేసరికి కాలనీవాసులకు అనుమానం వచ్చింది గతంలో ఇక్కడ ప్రభుత్వానికి సంబంధించిన స్థలం ఉండేదని బోర్డు కూడా ఉండేదని ఇప్పుడు కనిపించడం లేదని హద్దులు చెరిపేసి ప్రభుత్వ భూమిని కలుపుకుని నిర్మాణాలు చేస్తున్నారని అప్పుడు తెలిసింది ప్రభుత్వ స్థలంలో ఇల్ల నిర్మాణం చేయడానికి మున్సిపల్ అధికారులు అనుమతులు ఇవ్వడం ఏంటని కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

**ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ : - వివరణ**

మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ చెరువు దగ్గర ప్రభుత్వం స్థలం ఉందనేది మాకుతెలియదు గృహ నిర్మాణదారులు అనుమతుల కోసం ఇచ్చే డాక్యుమెంట్ లో పట్టాదారు.సర్వేనెంబర్ 199,200, లో ఒక ఎకరం మూడున్నర గుంటల భూమిలో 24 గృహాల నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోగా వాటికి అనుమతులు ఇచ్చామని మున్సిపల్ నిబంధన ప్రకారం గృహాలు నిర్మించుకోవాలని చెప్పామని కమిషనర్ తెలిపారు. అయితే అదే సర్వే నంబర్ల పక్కన ప్రభుత్వ స్థలం202, సర్వేనెంబర్ ఉందని ప్రభుత్వ భూమి కబ్జా జరిగిందని మాకు ఫిర్యాదు రావడం అలాగే కొన్ని పత్రికలలో రావడం చూసి స్థానిక ఎమ్మార్వో కు ఇట్టి విషయాన్ని తెలుపగా సర్వేచేసి ప్రభుత్వ స్థలం గుర్తించిన తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని అంతవరకు అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని తెలపడంతో గృహాల నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు,తెలిపారు.

## పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

మండల విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు



**రెంజల్, జూన్ 11(ప్రజాజ్యోతి ):** 2025-26 నూతన విద్యా సంవత్సరంకు గాను ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయడానికి బుధవారం రోజున రెంజల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రెంజల్ మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీలా హెడ్మాస్టర్ శంకర్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, కార్యదర్శి కిషోర్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి,అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రెంజల్ మండల కార్యవర్గ సభ్యుల ఎన్నిక




**రెంజల్, జూన్ 11(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుల ఎన్నిక బిజెపి రెంజల్ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో దూపల్లి గ్రామంలో మండల ఇంచార్జి రచ్చ సుదర్శన్ నిర్వహించి అనంతరం మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా దుంపల సంయుక్త, దేవోళ్ల యోగేష్, చుంచుల ప్రసాద్, లోలపు ఒడ్డెన్న, జనరల్ సెక్రెటరీగా ఈర్ల రాజు, గాండ్ల ప్రసాద్ సెక్రెటరీలుగా జెల్ల రుక్మిణి, పార్ధ రమేష్, రఘుపతి లక్ష్మయ్య, మమ్మాయి శివ కోశాధికారిగా బండారి రవి బీజేవైఎం మండల అధ్యక్షులుగాఅజయ్, మహిళ మోర్చా అధ్యక్షురాలిగా మాజీ జెడ్పిటిసి మేక విజయ ను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, మాజీ మండల అధ్యక్షులు గోపికృష్ణ, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వరదరాజపూర్‌లో నీటి కోసం మహిళల ధర్నా

– అధికారుల హామీతో ధర్నా విరమించిన మహిళలు





**మర్కూక్ జూన్ 11(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజపూర్ గ్రామంలో బుధవారం మహిళలు కాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ వరదరాజ్ పూర్ గ్రామంలో దాదాపు రెండు నెలలుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో నీటి సరఫరా పునరుద్ధరించాలని కోరారు, కాగా ఈ విషయం తెలుసుకున్న మండల ఎంపీడీవో, ఎంపీవో ప్రభుత్వ అధికారులు వరదరాజ పురం గ్రామానికి చేరుకొని, నీటి సమస్య వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు.

## గజ్వేల్‌లో బాలాజీ న్యూరో హాస్పిటల్ ప్రారంభం






**గజ్వేల్ జూన్ 11(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పిడిచెడ్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ న్యూరో హాస్పిటల్ బుదవారం ఘనంగా ప్రారంభించారు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి బాలాజీ న్యూరో హాస్పిటల్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొని యాజమాన్యానికి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా బాలాజీ న్యూరో హాస్పిటల్ డాక్టర్లు మాట్లాడుతూ, గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో బాలాజీ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని, అనుభవజ్ఞులైన డాక్టర్లతో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ వర్ధన్ రెడ్డి, డాక్టర్ సాయి, లింగ కనక ప్రసాద్, యావగారి సంతోష్ రెడ్డి, కర్రె సాయిలు, గుర్రాల కృష్ణమూర్తి, లాబ్ రాజు, పాతూర్ నర్సింలు,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి అస్వస్థత

– యశోద హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్న వైద్యులు

**చేర్యాల జూన్11(ప్రజాజ్యోతి):** ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం ఉదయం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రమాదవశాత్తు జారీ కింద పడి గాయపడ్డారు. వెంటనే అక్కడ ఉన్నవారు ఆయనను సోమాజిగూడ యశోద హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ వార్త తెలిసిన వెంటనే పెద్ద సంఖ్యలో చేర్యాల మండల పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు హాస్పిటల్‌కు చేరుకుని ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని వేడుకుంటున్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్ తరాల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు

– బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్





**రాయపోల్ జూన్ 11 ప్రజా జ్యోతి** కలేశ్వరం ప్రాజెక్టుపై పిసి ఘోష్ కమిషన్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో, తెలంగాణకు జీవనదిగా నిలిచిన ఈ ప్రాజెక్టును రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ కించపరుస్తున్న విషయంలో నిరసనగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ హైదరాబాద్‌లోని బి ఆర్ కె భవన్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రైతుల భవిష్యత్తు కోసం కేసీఆర్ తీసుకున్న దీర్ఘదృష్టి నిర్ణయానికి మద్దతుగా తన స్థానం స్పష్టంగా ప్రకటించారు. ఈ నిరసనలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్ తరాల కోసం కేసీఆర్ కాళేశ్వరం ఓ సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టు' అని వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేందర్‌సింగ్ కితాబు ఇచ్చారు అని చెప్పుకొచ్చారు. విచారించడం అంటే సీత అగ్ని ప్రవేశంతో సమానమే అని అన్నారు. ఇప్పుడే ప్రజలకు కాంగ్రెస్ పాలన అర్థం అవుతుంది. దేశంలో కాంగ్రెస్ పతనమైతే రాష్ట్రంలో ఇక కాంగ్రెస్ అనే పదమే ఉండదు. ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అని ఈరోజు నుంచి కాంగ్రెస్ పతనానికి నాంది అని అన్నారు

## భూ భారతీతో భూ సమస్యలకు పరిష్కారం

– కలెక్టర్ రాహుల్ రాజ్



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** భూభారతి కొత్త రెవిన్యూ చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని చిప్పల్ తుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. అనంతరం భూ సమస్యలపై రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతుల భూ సమస్యల పరిష్కారానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆయన వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సిద్ధిరామిరెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.



# అర్హులైన రైతులందరికీ పట్టాలు మంజూరు చేయాలి

– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ – సీపీఐ ఆధ్వర్యంలో చేర్యాల తహశీల్దార్‌కు వినతి




**చేర్యాల జూన్ 11(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టన్ని స్వాగతిస్తున్నామమని, వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధికారులను కోరారు. బుధవారం చేర్యాల పట్టణంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహాశీల్దార్ దిలీప్ నాయక్ కు సిపిఐ నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న నేపద్యంలో నేడు జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతు సమస్యను పూర్తి స్థాయిలో పరిశీలించి నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యలు పరిష్కరించి రైతులకు పెట్టా దార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. రైతులు భూ స్వాముల వద్ద కొనుగోలు చేసి సాదా బైనామ కాగితలతో కబ్జాలో ఉంటూ పంటలు పండించుకుంటున్న వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వం గతంలో నిరుపేదలకు పంపిణీ చేసిన భూముల్లో పట్టాలు లభించని రైతులకు పెట్టా సర్టిఫికేట్లు జారీ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పాత పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉండి కబ్జాలో ఉన్న రైతుల భూములకు కబ్జా పంచనామా నిర్వహించి పట్టాలు ఇవ్వాలని, గతంలో ధరణి ద్వారా వచ్చిన భూ సమస్యలను, కోర్టు పరిదిలో ఉన్న సమస్యలను ఇరువురు రైతుల ఏకాభిప్రాయం మేరకు పట్టాలు మార్పిడి చేసుకునే విధంగా చూడాలన్నారు. గతంలో రైతులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కలిగి ఉండి మ్యూటేషన్ కాకుండా పిండిగ్ లో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను నిర్ణీత కాలంలో సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామగల్ల నరేష్, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కౌన్సిల్ సభ్యులు గజ్జల సురేందర్,కందూరి నాగరాజు, గోమవరపు నరసయ్య, అందే యాదవ్వ, రైతులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో తలంబ్రాల పంపిణి

– రామకోటి రామరాజు సహకారంతో పంపిణి చేసిన వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి





**గజ్వేల్ ప్రజాజ్యోతి జూన్ 11** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా లోని కృష్ణానది తీరాన బీచుపల్లి ఆంజనేయస్వామి సన్నిధిలో శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు సహకారంతో భద్రాచల సీతారాముల కల్యాన ముత్యాల తలంబ్రాలు బుధవారం నాడు వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో వందలాది భక్తులకు తలంబ్రాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మా గ్రామానికి మొదటి సారిగా భద్రాచల దేవస్థానం నుండి తలంబ్రాలు రావడం మా అదృష్టం అని భక్తులు కోనియాడారు. ఆలయ అర్చకులు మారుతి పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సు




**చేర్యాల,జూన్ 11(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణం లోని రైతు వేదిక నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సును చేర్యాల మండల తహసీల్దార్ దిలీప్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్రామాల్లో రైతులకు భూ సమస్యలు ఉంటే వెంటనే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చేర్యాల రెవెన్యూ సదస్సులో 282 దరఖాస్తులు రాగా,వేచరేణి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 182 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సదస్సులో మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ రాజేందర్,రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు

# నీళ్లిచ్చిన నేతపై కుట్రలేలా

– మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి





**తొగుట జూన్ 11( ప్రజా జ్యోతి ):** తెలంగాణ కోసం చావునోట్లో తల పెట్టి తెలంగాణ సాధించి, తెలంగాణ బీడు భూముల్లో గోదావరి జలాలు పారించిన అపర భగీరథుడు కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేయడం సిగ్గుచేటని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కమీషన్ ముందు కెసిఆర్ విచారణకు హాజరువుతున్న దృష్ట్యా బి ఆర్ కే భవన్ కు వెళుతూ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయం లో కెసిఆర్, హరీష్ రావులకు కమీషన్ పేరిట నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగమేనని ఆయన పేర్కొన్నారు.. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్కడి నిర్ణయం తో నిర్మించింది కాదని, కేబినెట్ మొత్తం కలిసి తీసుకున్న నిర్ణయమని ఆయన పేర్కొన్నారు..కాంగ్రెస్,బీజేపీ కుమ్మక్కై కాళేశ్వరం పై అబాండాలు చేస్తున్నారని, –ఇది కేసీఆర్ ను బద్నామ్ చేసే కుట్రగా ఆయన పేర్కొన్నారు..కుసంస్కారం తో రెండు పార్టీలు కుటిల రాజకీయాలు చేస్తున్నాయని, మీ కుట్ర రాజకీయాలకు భయపడేది లేదన్నారు.. మరో దేశంలో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మించి ఉంటే చరిత్రలో నిలిచిపోయేది–కానీ మనదేశం లో రెండు జాతీయ పార్టీల కుట్రలకు పావుగా మారిందన్నారు. రెండు పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ఎవరు నమ్మరని, కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగాలు ప్రజలు తెలుసన్నారు..సీఎం రేవంత్ విద్వాంసపూరిత విధానాలతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, కాళేశ్వరం కమిషన్ కు హరీష్ రావు అన్ని ఆధారాలు ఇచ్చారన్నారు..60 ఏళ్ల పాటు తెలంగాణ కరువు, కాటకాలతో తల్లాడిల్లుతుంటే పట్టించుకున్న వారు లేరన్నారు..మహారాష్ట్ర తో చారిత్రాత్మక ఒప్పందం చేసుకొని కేవలం మూడేళ్లలో ప్రాజెక్టు నిర్మించి, నీళ్లు అందిస్తే ఓర్వలేక నే కుట్రలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు..ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా కెసిఆర్ ఎం చేసినా ప్రజలకోసమే నన్న విషయం తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు.. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు సుతారి రమేష్, నరుసెట్టి మల్లేశం, సుతారి రాములు, సుభాష్ గౌడ్, బెజ్జనమైన కనకరాజు, రాంబాబు, ఎంగలి నరేందర్, రవి గౌడ్, అనిల్, ఇంద్ర, మల్లేశం, నారాయణ తదితరులు ఉన్నారు..బి ఆర్ కే భవన్ కార్యక్రమం కు హాజరైన వారిలో సొసైటీ చైర్మన్ కే హరికృష్ణా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, బోధనం కనకయ్య, మంగ నర్సింలు, రాజిరెడ్డి, గొడుగు ఐలయ్య, నంధారం నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## భూభారతితో శాశ్వత పరిష్కారం

మెదక్ అర్డీఓ రమాదేవి



**మెదక్ (ప్రజాజ్యోతి )11 జూన్ :** భూభారతి (అర్. వో. ఆర్) చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు. బుధవారం భూభారతి రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరును పరిశీలించేందుకు మెదక్ ఆర్డీవో రమాదేవి మెదక్ మండలం మక్త భూపతిపురం గ్రామంలో ను సందర్శించి రెవిన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ రైతులు దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుంది అన్నారు. దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహిం చాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ సమర్థవం తంగా నిర్వహించా లన్నారు. ఉదయం 9 నుండిసాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించా లన్నదే ప్రభుత్వ చేయమని అన్నారు. ఈ సదస్సులో రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## పట్టణ కేంద్రంలో క్రైస్తవ ఉపవాస ప్రార్థనలు



**హుస్నాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్ లో బుధవారం ప్రపంచశాంతి, భారతదేశంలో క్షేమం గురించి క్రైస్తవ సహోదరులు 12 గంటల ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల క్షేమం, అనేక సమస్యల నిమిత్తము ప్రార్థించడం జరిగిందని హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోలమన్ రాజు తెలిపారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులు, ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వెల్లడించారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వల్లపు రాజు, సత్యానందం, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాండు, పాస్టర్ ఆదం బెన్నీ, హుస్నాబాద్ మండల పాస్టర్ల అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, పాస్టర్ ఇసాక్, పాస్టర్ మోసెస్, పాస్టర్ సామిల్ రెడ్డి, పాస్టర్ డేవిడ్, పాస్టర్ ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాలక మండలి సభ్యులు కే మల్లయ్య స్వామి సన్మానించిన గ్రామ పెద్దలు

**జహీరాబాద్, జూన్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండలంలోని గల దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ పాలక మండలిని నియమిస్తూ ధర్మ కర్తలుగా ప్రమాణ స్వీకారం కే మల్లయ్య స్వామి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాగేష్ సజ్జన్ బొగ్గుల నాగన్న సార్ మర్యాద పూర్వకముగా కలిసి మల్లయ్య స్వామి కి పూలమాలలతో షాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ తమ్ముళి మరియు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆనందాల హరివిల్లు అంగన్వాడీ కేంద్రాలు



- అమ్మ మాట బడిబాట కార్యక్రమం విజయవంతం
- అంగన్వాడీలలో చేర్పించి పిల్లల ఎదుగుదలకు తోడ్పాటునందించండి
- తాండూరు అడిషనల్ సిడిపిఓ శ్రీలక్ష్మి



**తాండూర్ జూన్ 11 ప్రజాజ్యోతి :** మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించే అంగన్వాడీ కేంద్రాలు ఆనందాల హరివిల్లుగా ఉంటా యాని తాండూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అడిషనల్ సిడిపిఓ శ్రీలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణంలోని గాంధీనగర్ అంగన్వాడీ కేంద్ర పరిధిలో స్థానిక అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో హ్యాపీ ప్లే స్కూల్, అమ్మ మాట అంగన్వాడి బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి అడిషనల్ సిడిపిఓ శ్రీలక్ష్మి, స్థానిక మాజీ కౌన్సిలర్ సంగీత ఠాగూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పిల్లల ప్రారంభ బాల్య సంరక్షణ విద్య(ఈసిసిఈ) పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రీ-స్కూల్ అంగన్వాడీ పిల్లలకు సులువుగా నేర్చుకునే విధానాన్ని తల్లిదండ్రులకు వివరించి చెప్పారు. ఇది వరకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రవేశాలు పొందిన పిల్లలను క్రమం తప్పకుండా( ప్రీ-స్కూల్) అంగన్వాడీలకు పంపించడం తోపాటు ఆరోగ్యకరమైన పిల్లల తల్లిదండ్రులకు ఉత్తమ అవార్డులు అందించడం జరిగిందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో విద్యా సంవత్సరం ప్రారంభంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రైవేటు ప్లే స్కూల్ కు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో అనేక సదుపా యాలు కల్పించమన్నారు. పిల్లల ఎదుగుదలను గుర్తించే విధంగా పిల్లల బరువులు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగు తుందన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి అన్ని అంగన్వాడిలలో పిల్లలకు, దినసరి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతోపాటు అదనంగా ఎగ్ బిర్యానిని అందించడం జరుగు తుంద న్నారు.అంతే గాకుండ అంగన్వాడీలలో బడి గంట కార్యక్రమం కూడా ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. అంగన్వాడిలలో పిల్లల ప్రవేశం కోసం ప్రత్యేక కార్యచరణలో భాగంగా పిల్లల తల్లిదండ్రులతో సెల్ఫీ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, అంగన్వాడి టీచర్ రాధ, అంగ న్వాడి హెల్పర్ అనిత స్థానిక తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పత్రిక స్వేచ్ఛను హరించడం అప్రజాస్వామికం

- ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదరి గోవింద్ నాయక్



**పరిగి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అక్రమ అరెస్టులను ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా తీవ్రంగా ఖండిస్తుందని, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావ్ అప్రజాశ్వమికం అని రాష్ట్ర ప్రధాన కార్యదరి గోవింద్ నాయక్ అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 మౌలిక హక్కులకు వ్యతిరేకంగా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం ఎడాది పాలనలో జరిగిన అవినీతి, మోసాలను వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకే ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేకంగాపత్రిక స్వేచ్ఛను ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం హరిస్తున్నదని అని అన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలోనే పిల్లలను చేర్పించాలి

- అమ్మ మాట అంగన్వాడి బాట విజయవంతం చేద్దాం
- ఈ నెల 10 నుంచి 17 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- తాండూరు ఏసిడిపిఓ శ్రీలక్ష్మి వెల్లడి



**తాండూర్ జూన్ 11 ప్రజాజ్యోతి :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుంచి 17వరకు అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తాండూరు ఐసిడిస్ ప్రాజెక్ట్ అడిషనల్ సిడిపిఓ శ్రీలక్ష్మి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో ప్రత్యేక అలంకరణతో పండు గను తలపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు.అంతే కాకుండా పిల్లలతో పాటుగా తల్లిదండ్రులను స్వాగతించేలా ఏర్పాట్లు చేసి వారితో సెల్ఫీ ఫొటోలు తీసుకోవాలని సూచించారు. ఎఎల్ యం ఎస్ సి కమిటీ సభ్యులు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. జూన్ 11న 3సంవత్సరాలు పైబడిన పిల్లలను గుర్తించెందుకు గృహాలను దర్శించాలన్నారు. అంగన్వాడిలలో ప్రత్యేకతలు ప్రీ స్కూల్ కార్యకలాపాలు,వర్క్ బుక్స్, పిల్లల కోసం స్టోరీ బుక్స్, ప్రీ-స్కూల్ కిట్ మెటీరియల్, స్కూల్ సంసిద్ధత కార్యకలాపాలు, అభివృద్ధి అంచనా కార్డుల ప్రదర్శన ప్రీ-స్కూల్ విద్యను పూర్తి చేసిన పిల్లలకు ప్రీ స్కూల్ సర్టిఫికేట్ జారీ (గ్రాడ్యుయేషన్ డే), 5 ఏండ్లు దాటిన విద్యార్థులను ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమాలు చేయాలన్నారు. పోషణ్ (వాటికాస్) కిచెన్ గార్డెన్‌లను అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేయాలన్నారు. జూన్ 12,13, 16 తేదీలలో పిల్లలతో స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం

- అంతారంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తాహశీల్దార్ తార సింగ్



**తాండూర్ జూన్ 11 ప్రజాజ్యోతి :** రైతుల ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసమే భూపతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని తాండూరు తాహశీల్దార్ తారసింగ్ రైతులకు సూచించారు. బుధవారం రోజు మండలంలోని అంతారం, వీరారెడ్డిపల్లి,రాంపూర్ గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులలో తాండూరు తాహశీల్దార్ తారా సింగ్,డిప్యూటీ తాహశీల్దార్ లలిత మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా అమలులోకొచ్చిన భూభారతి చట్టంతో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడం కోసమే అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు.అంతారం రైతు వేదికలో జరిగిన రెవిన్యూ సదస్సులో వివిధ భూ సమస్యలపై రైతులు తహశీల్దార్ కు దరఖాస్తులు సమర్పించారని చెప్పారు.అంతారంలో 21,వీరా రెడ్డి పల్లి లో నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. అట్టి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కుంటా మని చెప్పారు.రెవెన్యూ సదస్సులు జరిగిన గ్రామాలలో భూ సమస్యలు ఉన్న రైతులందరూ కూడా సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన అమ్మ మాట అంగన్వాడీ బాట...





**పరిగి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టులో భాగంగా చిట్యాల, బసిరెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీడీపీఓ మహెరున్నిసా బేగం ఆధ్వర్యంలో చిన్నారులు అంగన్వాడీ బడిలో చేరాలని వారికి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 3 సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంలో గ్రామ పంచాయతీలు, గ్రామ ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మహెరున్నిసా బేగం తో పాటు సూపర్ వైజర్ ఉజ్వల, ఏడ్ల్యూటి శారదా, ఏడ్ల్యూహెచ్ పద్మమ్మ, హెల్త్ సూపర్ వైజర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణి స్త్రీ లు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

- ఎడ్లబండ్ల ఊరేగింపులో బిజెపి నాయకులు





**తాండూర్ జూన్ 11 ప్రజా జ్యోతి :** తాండూర్‌లో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని రైతులు ఘనంగా జరుపుకున్నారు. తాండూరు పట్టణ శాఖ బిజెపి అధ్యక్షుడు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో భాగంగా ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించిన రైతులు ఎడ్లబండ్లపై ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు భద్రేశ్వర్ పాల్గొని రైతులకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఏరువాక పౌర్ణమి అనంతరం రైతులు పొలాల వద్ద పనులకు నిమగ్నము కావడం నేటి నుండి జరుగుతుందని గుర్తు చేశారు. రైతులు అత్యంత పవిత్రంగా భావించే ఏరువాక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని రైతులు తీపి వంటకాలతో పండుగను ఘనంగా జరుపుకున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్, ప్రహ్లాద రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, వడ్డే సాయిలు రైతులు పాల్గొన్నారు.

## మాభూమి మా పేరా చేయించండి

- కబ్జాలో ఉన్నప్పటికీ రికార్డులో ఎక్కకపోవడం విచారకరం
- తాతల ఆస్తులు వారసులకే చెందే విధంగా చర్యలు తీసుకోండి
- బాధితులు రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు






**మోమిన్ పెట్ జూన్ 11 (ప్రజా జ్యోతి) :** మాభూమి మా పేర చేయించాలని, కబ్జాలో మేమే ఉన్నప్పటికీ రికార్డులో లేకపోవడం విచారకరమని, తాతల నాటి ఆస్తులు వారసులకే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని మోమిన్ పెట్ మండలంలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన పట్లోళ్ల బసప్ప, రాజు, పట్లోళ్ల హనుమంతు లు గురువారం ప్లకాడు లతొ నిరసన తెలుపుతుండగా రెవెన్యూ సదస్సుకు వచ్చిన తహసిల్దార్ రవీందర్ కల్పించుకొని మీ సమస్య ఏమిటో రాతపూర్వకంగా తమకు సమాచారాన్ని ఇవ్వాలని చెప్పడంతో వారు శాంతించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల బసప్ప వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దుర్గం చెరువు గ్రామంలో ఉన్న 216 సర్వే నంబర్లో 2.20 గుంటలు, 208 సర్వే నంబర్ లో 1.10 గుంటల భూమిని మా పేరా చేయించాలని తహసిల్దారును కోరారు. వారసత్వంగా మా తాతగారైన కోటప్ప పేరు మీద ఉన్న భూమి మా నాన్న అయినా పట్లోళ్ల రాజప్ప పేరు మీదికి రాకుండానే చన్ బసప్ప పేరు మీదికి ఎలా వచ్చిందో వివరించాలని వారు డిమాండ్ చేశారు. మేము చాలా రోజుల నుండి కబ్జాలో ఉన్నామని మాభూమి మా పేరు మీద వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దారును వేడుకున్నారు. దీనితో తహసిల్దార్ కల్పించుకొని రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్లయితే రెవిన్యూ సిబ్బంది ద్వారా పంచనామ నిర్వహించి మీకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు 36 వచ్చాయని తాసిల్దార్ రవీందర్ తెలిపారు ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్ సరిత మహేష్ గౌడ్ రాజు సునీత అలవేలు పంచాయతీ కార్యదర్శి అనిత, వివిధ పార్టీల నాయకులు సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో 13వ తేదీన ఇందిరమ్మ ఇండ్లమంజురు పత్రాలు పంపిణీ

- ఎంపీడీవో విజయ్ కుమార్



**బషీరాబాద్ జూన్ 11 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన 13వ తేదీన శుక్రవారం రోజు బషీరాబాద్ మండలంలో కొర్విచెడ్ గుర్రాల అనంతమ్మ కళ్యాణమండపంలో లబ్ధిదారులకుతాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి అధికారులు, గ్రామ కార్యదర్శులు, ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు.

## ఏరు ముందా ఏరువాక ముందా





**మోమిన్ పేట్ జూన్ 11 (ప్రజాజ్యోతి) :** పూర్వకాలంలో రైతులు ఏరు ముందా ఏరువాక పున్నమి ఉందా అని అంటున్నారు వేరేవాక వచ్చిందంటే రైతులు విత్తనాలు వేయడం ప్రారంభిస్తారు అలాగే ఏరువాక పౌర్ణమి రోజున ఎడ్లను కడిగి రంగు రంగులతో అలంకరించి గ్రామంలో ఏరువాక పున్నమి రోజున బండ్లను కట్టి ఊరేగింపు చేస్తారు పాడి పంటలు బాగా పండాలని రైతులు కోరుకుంటారు ఏరువాక పున్నమి వచ్చిందంటే రైతులకు పండగే పండుగ రైతులు ఈ పండుగ రోజున కొత్త వస్త్రాలు ధరించి బండ్లకు అలంకరించి ఎడ్లను కట్టి ఊరేగింపు చేయడంతో ప్రజలను ఆకట్టుకుంటాయి ప్రతి గ్రామములో ఎనికే పల్లి మో మిన్ పేట్ వెల్చల్ దుర్గం చెరువు టేకులపల్లి అన్ని గ్రామాలలో ఏరువాక పౌర్ణమి ఘనంగా అంగారంగా వైభోగంగా నిర్వహిస్తారు ప్రజలు కేరింతలు కొడుతూ బండ్లపై ఎక్కి పిల్లలు పెద్దలు చాలా ఆనంద ఉత్సాహముతో కాలం గడుపుతారు

## హయత్ నగర్‌లో ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్

హయత్ నగర్ సర్కిల్ 3 డిసి తిప్పర్తి యాదయ్య



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 11 (ప్రజాజ్యోతి) :** వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ ఆదేశాలతోఎల్బీనగర్ జోన్ పరిధిలోని జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ 3లో ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ఈ నెల3 నుండి25వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య తెలిపారు. ఇందులో భాగంగా హయత్ నగర్ సర్కిల్ 3 పరిధిలోని బృందావన్ కాలనీ వీరభద్ర నగర్ కాలనీ విజయ నగర్ కాలనీలో డిప్యూటీ ఈఈ నీలిమతో కలిసి శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసి తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో భాగంగా ప్రజలు అంటువ్యాధుల బారినపడకుండా కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తరలించడం జరుగుతుందన్నారు.రోడ్లపైన మట్టి కుప్పలు పేరుకుపోయివరద నీరు వెళ్లకుండా నిలిచి కాలనీలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంటుందని సమస్యను దృష్టిలో ఉంచుకొని యంత్రాలు సనిటేషన్ సిబ్బంది సహాయంతో మట్టిని తొలగించడం జరుగుతుందన్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి వర్షాకాలంలో వరద నీరు సాఫీగా ముందుకు వెళ్లేందుకుచర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు కాలనీవాసులందరూ సహకరించాలని తిప్పర్తి యాదయ్య విజ్ఞప్తి చేశారు. వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, జవాన్ శ్రీనివాసరావు, ఎస్.ఎఫ్.ఏలు పి.రాకేష్, డి.నరేష్, పగిళ్ల నాగన్న సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్ బెస్టాస్ కాలనీకి నేనే రాజు... నేనే మంత్రి అంటున్న బస్తీ నాయకుడు

- స్థానిక నాయకుల అండదండలతో ఇష్టారాజ్యంగా వేలుస్తున్న అక్రమ నిర్మాణాలు
- ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మతులబు ఏంటి...?
- ప్రజా పాలనలోనూ పట్టించుకోని అధికార యంత్రాంగం
- స్థానిక నాయకులు, అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణదారులు







**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని ఆస్ బెస్టాస్ కాలనీలో ఇదే పరిస్థితి నెలకొంది. ఆస్ బెస్టాస్ కాలనీకి నేనే రాజు... నేనే మంత్రి అని ఓ బస్తి నాయకుడు అక్రమ నిర్మాణాలను ప్రోత్స హిస్తున్నాడు. ఆస్ బెస్టాస్ కాలనీలో కనీసం టౌన్ ప్లానింగ్ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా స్టిల్ ప్లస్ ఫోర్ వేస్తున్నారంటే ఆ స్థానిక నాయకుడి అండదండలు ఉంటేనే ఈ అక్రమ నిర్మాణాలు కొనసాగుతుందని స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ అక్రమ నిర్మాణ దారుల నుండి స్థానిక బస్తీ నాయకులు అమ్యమ్యాలు తీసుకొని వారికి వత్తాసు పలుకుతున్నాడని విమర్శలు లేకపోలేదు.

**అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం ఎందుకు..? :** అక్రమ నిర్మాణాన్ని అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే సూత్రధారులుగా వ్యవహరిస్తూ నడిపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదనపు అంతస్తుకు ఇంత అని వసూలు చేస్తూ అక్రమాలను సక్రమంగా మారుస్తున్నారని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెలుతున్నా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

**టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడం లేదు :** ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఈ అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ ఘటనలు తేటతెల్లం చేస్తున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు సెక్షన్ అధికారులు నెలనెలా లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ, అడ్డగుట్ట, శాతవాహన నగర్ లో అనుమతులకు మించి ఇస్తారాజ్యంగా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోయి ఎలాంటి భయం లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. గల్లీలో సైతం అనుమతులు లేని కట్టడాలు వెలుస్తున్న తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన వారే లంచాలకు అలవాటు పడి కనీసం అటువైపు చూడకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భవన, కమర్షియల్ నిర్మాణదారులు అడ్డు అదుపు లేకుండా తమ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. ఈ అక్రమలపై ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం మొద్దు నిద్ర నటిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తూతూ మంత్రంగా నోటీసులు :** ఎవరైనా ఫిర్యాదులు చేస్తే అక్రమ నిర్మాణ దారుల వద్ద నుండి భారీగా ముడుపులు తీసుకుంటూ తూతూ మంత్రంగా వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని, ఆ తర్వాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణ దారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను పెంచి పోషించడం సర్వసాధారణంగా మారిందని, అధికారులు ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగిస్తూ కోట్లు గడిస్తున్నారు అని స్థానికులు ఆరాపించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా, అధికారులు మాత్రం రాజకీయ నాయకులు కనుసన్నల్లో పనిచేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజల ఫిర్యాదు చేసిన అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.

**ప్రజా పాలనలోనూ పట్టించుకోని అధికార యంత్రాంగం :** అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసి విసిగిపోయిన స్థానిక ప్రజలు ప్రజా పాలనలోనూ ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తమ గోడు వినేవారు లేరా అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ప్రజా పాలన పేరుతో ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని భావించినా... క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదని ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను కూడా అధికారులు పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు వస్తాను పలుకుతున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ప్రజాక్షేత్రంలో పర్యటించాలి కానీ, రాజకీయ నాయకులకు వత్తాసు పలకకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన పిదప సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ నాయకులు

జగిత్యాల, జూన్ 11,(ప్రజాజ్యోతి)
ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ధర్మపురి కి తొలిసారిగా విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష



ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి కలిశారు.ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని వారు కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్కను అందించి శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే అయిన లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు వేణుగోపాలరావు గణేష్ వంశీ శివ ప్రసాద్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, జూన్ 11,(ప్రజాజ్యోతి)
జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో 6లక్షల నిధులతో నిర్మించిన



గౌడ యువజన సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి,డిఈ మిలింద్,ఏఈ విజయ్, కార్యదర్శి ప్రమోద్, మాజీ ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి, గౌడ్ సంఘం అధ్యక్షులు వెంకటరాజం, నాయకులు సుగుణాకర్ రావు, భీమారావు,దూడ వెంకటేష్,వావిలాల నవీన్, ధర్మరాజు,సుదర్శన్,పూర్ణచందర్ రావు,రాజశేఖర్,విగ్నేష్, గౌడ సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల టౌన్, జూన్ 11,(ప్రజాజ్యోతి)
శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు సమీపంలో, జగిత్యాల ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు,



చిలక ముక్కు విష్ణు అచార్య, ఆధ్వర్యంలో ఆరోగ్య హెూమము నిర్వహించారు. హెూమము చేయడం ద్వారా కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, వ్యాపార సమస్యలు, తొలిగిపోగలవు, యిట్టి హెూమములో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి వడ్లగట్ట శంకర్, ధర్మ కర్త భారతాల రాజసాగర్ భక్తులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం ప్రారంభం

జగిత్యాల, జూన్ 11,(ప్రజాజ్యోతి)
రాష్ట్ర విద్యా శాఖ సూచనల మేరకు బుధవారం రోజున జ్పీహెస్, పీస్ జాబితా పూర్ లో బడిబాట ప్రారంభించారు.ఇంటింటికి తిరిగి, కరపత్రాలు ఇస్తూ, ప్రభుత్వ పాఠశాల లో ఉండే సదుపాయాల గురించి తెలియజేశారు.అత్యధిక విద్య




అర్హతలు కలిగిన, ఎక్కువ అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా భోదన జరుగుతుందని అన్నారు.ఐఐఐటి బాసర ఉపయోగాలు, ఎన్ఎంఎంఎస్ స్కాలర్షి ప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోషకులు శ్రీధర్, రవి,శ్రీనివాస్,గణేష్ పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి ని కలిసి ఖుతుబొద్దిన్ పాషా

మెట్ పల్లి ప్రతి నిధి, జూన్ 11,ప్రజా జ్యోతి:
నూతనంగా తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు చెప్పినా మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కుతుబుద్దీన్ పాషా. ఈ సందర్భంగా కుతుబుద్దీన్ పాషా మాట్లాడుతూ ప్రజల కొరకు అ హర్నిశలు పనిచేస్తున్నటువంటి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, జగిత్యాల జిల్లాకు మంత్రి పదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి , ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి, టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు కి ధన్యవాదాలు తెలిపారు.




# దేశానికి అన్నం పెట్టే రైతుల పండగఏరువాక పూర్ణిమీ

### ఏరువాక పౌర్ణమి రోజున రైతులు పూజలు చేసి వ్యవసాయాన్ని ప్రారంభిస్తారు

జగిత్యాల, జూన్ 11, ప్రజాజ్యోతి:
జగిత్యాల జిల్లాలోని రైతులు బుధవారం రోజున వ్యవసా పనిముట్లకు ఎడ్లకు పూజలు చేసి దుక్కిని దున్నాడాన్ని ప్రారంభించారు ఏరువాక పౌర్ణమి కి ఎంతో విశిష్టత ఉంది వ్యవసాయం ఒక యజ్ఞం.. వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు భూమి పూజ చేయడం అనాదిగా వస్తున్న ఆచారం.. పొలాల్లో మొది దుక్కి దున్నడాన్ని 'ఏరువాక' అంటారు. ఏరు అంటే ఎద్దులను కట్టి దున్నడానికి ఆరంభమని చెబుతారు

అందులో జ్యేష్ఠ పౌర్ణమికి ప్రత్యేక స్థానముంది. ఎందుకంటే ఈ పౌర్ణమి రోజే రైతులు వ్యవసాయ పనులను ఆరంభిస్తూ భూమి పూజ చేస్తారు. జ్యేష్ఠ పూర్ణిమనే ఏరువార పౌర్ణమి లేదా ఏరువాక పూర్ణిమ అని అంటారు. పంచభూతాత్మకమ్మైన ప్రకృతిని దైవంగా ఆరాధించడంభారతీయుల సంప్రదాయం.. భూమిని భూమాతగా కొలుస్తూఉంటాం.. వ్యవసాయం మన మనుగడకు జీవనాధారం.. వ్యవసాయం ఒక యజ్ఞం.. వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు భూమి పూజ చేయడం అనాదిగా వస్తున్న ఆచారం.. పొలాల్లో మొది దుక్కి దున్నడాన్ని 'ఏరువాక' అంటారు. ఏరు అంటే ఎద్దులను కట్టి దున్నడానికి ఆరంభమని చెబుతారు వర్ష ఋతువు ఆరంభం కాగానే జ్యేష్ఠ పూర్ణిమనాడు రైతులు ఉదయమే ఎడ్లను కడిగి కొమ్ములకు రంగులు పూసి గజ్జెలు, గంటలతో అలంకరించి, కట్టేకాడిని ధూపదీప నైవేద్యాలతో పూజిస్తారు. కాడెద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎద్దులకు భక్ష్యాలు తినిపిస్తారు. పొలాలకు వెళ్లి భూతల్లికి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఎద్దులను రంగులు, రకరకాల బట్టలతో అంకరించి డప్పులు, మేళతాళాలతో ఊరేగించారు. ఎద్దు అంటు రోగాల బారిన పడకుండా వాటికి ఆయుర్వేద మందులను, నూనెలను తాగిస్తారు.

జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమను ఏరువాక పూర్ణిమ అని కూడా వ్యవహరిస్తారు. నాగలి సారించి పనులు ప్రారంభించడానికి మంచి నక్షత్రం జ్యేష్ఠ అని జ్యోతిష్యశాస్త్రం చెబుతోంది. ఆ నక్షత్రంతో చంద్రుడు కూడి ఉండే రోజు జ్యేష్ఠ పూర్ణిమ. ఓషధులకి, సస్యానికి అధిపతి అయిన చంద్రుడు జ్యేష్ఠా నక్షత్రానికి చేరువలో ఉన్న తరుణంలో ఏరువాక పూర్ణిమ శుభ ఫలితాలను అందిస్తాడు. అందుకే జ్యేష్ఠ పూర్ణిమనాడు మొదటిసారి పొలాన్ని దున్నుతారు. ఏరువాక పూర్ణిమను సీతాయజ్ఞం అని సంస్కృతంలో ఉ ద్వృషభ యజ్ఞం అని, కన్నడంలో కారణి పబ్బం అని జరుపుకుంటారు.

వేదకాలంలో ప్రతి పనిని యజ్ఞంగానే భావించేవారు. ప్రాచీనకాలం నుంచి జ్యేష్ఠ పూర్ణిమను ఏరువాక పూర్ణిమగా వ్యవహరిస్తున్నారు. అధర్వవేదం ఏరువాకను 'అనడుత్సవం'గా చెప్పింది. క్షేత్రపాలకుని మంత్రాలతో స్తుతించి నాగలితో భూమిని దున్ని విత్తనాన్ని చల్లడం ఆచరణలో ఉంది. తర్వాతి కాలంలో పరాశరుడు, బోధాయనుడు మొదల్కైన మహర్షులు తమ గుహ్య సూత్రాల్లో ఈ పండుగను ప్రస్తావించారు. విష్ణుపురాణం సీతాయజ్ఞంగా ఏరువాకను వివరించింది. సీత అంటే నాగలి అని అర్థం. 'వప్ప మంగళ దివసం'.. 'బీజవాపన మంగళ దివసం'...'వాహణ పుణ్యాహ మంగళమ్'...'కర్షణ పుణ్యాహ మంగళమ్..' అనే పేర్లతో ఈ పండుగను వైభవంగా జరుపుకునేవారు. శుద్ధోదనమహారాజు ఆనాడు కపిలవస్తులో లాంఛనంగా ఈ ఏరువాకను ప్రారంభిస్తూ బంగారు నాగలిని కర్షకులకు అందించినట్లుగా ఓ ఐతిహాస్యం. హాలుడు రాసిన గాథాసప్తశతిలో ఏరువాక గురించి గాథలున్నాయి. తెలుగు పండుగల్లో సాహిత్యధారాలున్న కొన్ని వేల సంవత్సరాల అతి ప్రాచీన పండుగ. శ్రీకృష్ణ దేవరాయల కాలంలో కూడా ఏరువాక సందర్భంగా రైతన్నలను సమాదరించినట్టు తెలుస్తుంది

ఏరువాక పున్నమి విధి విధానాలు
ఏరువాక పున్నమి రోజు రైతులంతా ఉదయాన్నే ఎద్దులను చక్కగా కడిగి కొమ్ములకు రంగులు వేసి అలంకరిస్తారు. ఎడ్లకు, నాగలికి, భూమాతకు పూజ చేసి, ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి ఎడ్లకు ఆహారంగా పొంగలిని పెడతారు. అనంతరం రైతులందరూ సామూహికంగా మేళతాళాలతో ఎడ్లను తోలుకుంటూ పొలాలకు వెళ్లి దుక్కి దున్నుతారు.

ఏరువాక రోజున రైతులు ఎవరికీ అప్పు, చేబదులు ఇవ్వరు. డబ్బు పెట్టి ఏమీ కొనరు. ఇంట్లోని వస్తువులు బయట వారికి ఇవ్వరు. ఈ పండగకు కావలసిన వస్తు సామగ్రి అంతా ముందు రోజే తెచ్చుకుంటారు. ఈ రోజున ఆడపడుచులు పుట్టింటికి వస్తారు. ఇంట్లో పిండి వంటలు చేసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో ఎడ్ల పందాలు జరుపుకుంటారు.

ఇతర పేర్లు
ఈ పండుగకు జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి, కృషిక పున్నమి, ఏరువాక పౌర్ణమీ అనే పేర్లు కూడా ఉన్నాయి. సంస్కృతంలో ఈ పండగను ఉ ద్వృషభ యజ్ఞమనీ, కన్నడలో కారుణిపబ్బ అనీ పిలుస్తారు. మన పంచాంగాలలో ఈ రోజును వృషభ పూజ, హల ప్రవాహ లాంటి పదాలతో కూడా వ్యవహరిస్తారు. అంటే ఎద్దులను పూజించడం, నాగలి సాగించడం ఈనాటి విధాయ కృత్యాలని తెలుస్తోంది.

ఏరువాక పున్నమి గురించి ప్రస్తావన



తొలిసారిగా భూక్షేత్రం లో నాగలిని కదల్చడానికి ముందు భూమి పూజ చేయాలనీ ఋగ్వేదం వివరిస్తుంది. ఇదే ఈ పండగను గురించి తెలిపే ప్రాచీన ప్రస్తావన. ఏరువాక పున్నమిని వప్పమంగల దివసంగా రైతాంగం జరుపుకునే వారని జాతకకథల ద్వారా తెలుస్తోంది. విష్ణుపురాణంలో సీతాయజ్ఞం అనే మాట వినవస్తుంది. దీనికి అర్థం నాగేటి చాలు అని తెలుస్తోంది. హాలుని గాథాసప్తశతిలో కూడా ఏరువాకపున్నమి గురించి వివరించారు.

## పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి..అంగన్వాడీలో చేర్పించండి

కరీంనగర్ బ్యూరో, జూన్ 11, (ప్రజాజ్యోతి)
పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు అంగన్వాడీలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి అంగన్వాడి కేంద్రాలు పున: ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కారాNనా గడ్డ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ వేడుకలుపండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా అంగన్వాడిలో చేరిన పిల్లల తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 3 నుండి ఆరేండ్ల లోపు పిల్లందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్ తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు



పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. ఈ నెల 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కువ మంది చేరేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు.
అంగన్వాడీ పునః ప్రారంభం సందర్భంగా పిల్లలకు కోడిగుడ్డు బిర్యానీ సిద్ధం చేయగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడీపీఓ సబిత పాల్గొన్నారు.

## కేసీఆర్ జీవితం తెలంగాణ కోసమే సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్ బ్యూరో, జూన్ 11, (ప్రజాజ్యోతి)
తెలంగాణ జాతిపిత కేసీఆర్ ను అర్థం చేసుకోవడానికి రేవంత్ రెడ్డి జీవితకాలం సరిపోదని అన్నారు.



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారు.బుధవారం హైదరాబాద్ లో బీఆర్కే భవన్ వద్ద మాట్లాడుతూ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశ ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు అని వారు అన్నారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో భాగంగా విచారణకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారించడం పై మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ గారు మండిపడ్డారు.తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు 'ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, శాశ్వత పరిష్కారం చూపించారని కేసీఆర్ దూర దృష్టిని అర్థం చేసుకోవడానికి ప్రతిపక్ష నాయకులకు జీవితకాలం కూడా చాలదు'అని ధ్వజమెత్తారు.కేసీఆర్ కమిషన్ ముందు నుంచో బెడితే మీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని వారు అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడు మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూరుNలే బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు అని కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు అని కొనియాడారు.
భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య మార్గాల్లో తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని సర్ధార్ రవీందర్ సింగ్ అన్నారు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకులు పోన్నం అనిల్ గౌడ్, రాజేశ్వర రెడ్డి కొత్తకొండ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి పంచాయతీ కార్యదర్శి రాజయ్య

కొనరావుపేట: జూన్.11(ప్రజా జ్యోతి)
పిల్లల భవిష్యత్తుకు పునాది అంగన్వాడీ కేంద్రం అని పంచాయతీ కార్యదర్శి నాయిని రాజయ్య అన్నారు మండలంలోని పల్లిమక్తా గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను భవిష్యత్తు కోసం తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అన్నారు 36 నెలలు దాటిన ప్రతి ఒక్కరిని అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తెలిపారు అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని పిల్లలు తీసుకోవాలని సూచించారు ఈ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పిల్లలలో ఎదుగుదల వస్తుందని శారీరక మానసిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడి కేంద్రాలలో అందిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎనగంటి దేవేంద్ర ఆయా కవిత తల్లులు పిల్లలు పాల్గొన్నారు




## అమ్మ మాట అంగన్వాడి బాట

మెట్ పల్లి ప్రతినిధి, జూన్11, ప్రజాజ్యోతి :
పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్వాడి సెంటర్ కాశిబాగు, ఇందిరా నగర్, ముస్లిం పుర సెంటర్లో మెట్పల్లి ఐ సి డి ఎస్ ప్రాజెక్టు
సి డి పి ఓ మనేమ్మ ఆదేశానుసారం అంగన్వాడి సెంటర్లలో




బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా. తల్లులు పిల్లలతో కాలనీలలో ర్యాలీ కార్యక్రమం జరిపినారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ లకు తీసుకురావాలని తల్లులకు అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ అవగాహన కార్యక్రమం నిర్వహించారు, అంగన్వాడీ అలంకరణ, పిల్లలకు ఎగ్గ బిర్యానీ అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్లు, అనురాధ, విజయలక్ష్మి, సంగీత, తల్లులు పిల్లలు పాల్గొన్నారు..

## వార్డు పనులు పరిశీలించిన ప్రత్యేక అధికారి

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 11, ప్రజా జ్యోతి:
అడిషనల్ కలెక్టర్ మెట్పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీమతి బిఎస్ లతా మున్సిపాలిటీ లోని ఎనిమిదవ వార్డులలో



చేపడుతున్న డెవలప్మెంట్ వర్క్ సీసీ రోడ్ల పనులను బుధవారం పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్, డిఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్ , శేఖర్ ,సృజన్, కాంట్రాక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

## శిశుగృహ నుండి శిశువు దత్తత

కరీంనగర్ బ్యూరో, జూన్ 11, (ప్రజాజ్యోతి)
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 11 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, రాజేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి





బుధవారం తనిఖీ చేశారు.ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు.తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## కళాశాలకు మరమ్మతులు ప్రారంభం.

### ఎమ్మెల్యే రామదాసు కు కృతజ్ఞతలు.

### ప్రిన్సిపాల్ ఎన్. విజయ కుమారి.

కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రం కారేపల్లిలో గల ప్రభుత్వ జూనియర్కళాశాల మరమత్తులను బుధవారం



ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. విజయ కుమారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ కళాశాల భవనము పాతది అయినాది, వర్షం వస్తే కురుస్తుంది, కూ లుడుకు సిద్ధంగా ఉండి ప్రమాదకరంగా తయారైంది, అందు నిమిత్తం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయకుని కలిసి మరమ్మతుల గురించి వివరించగా వెంటనే ఆయన స్పందించి మరమత్తుల నిమిత్తం సింగరేణి యాజమాన్యం నుంచి రూ 30,00,000 లు మంజూరు చేయించనైనది. అట్టి మరమత్తులు ఈ రోజు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ప్రారంభంచటం జరిగింది. ఇందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 2025-26 సం|| గాను ఇప్పటి వరకు అడ్మిషన్లలో జిల్లా లోనే అత్యదికంగ (110) అయినందున ఇంటర్ విద్యాశాఖ డైరక్టర్, ఖమ్మం జిల్లా %ణ×జూ% కళాశాల ప్రిన్సెపాల్, సిబ్బందిని అభినందించారని ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట

ఇల్లందు, జూన్ 11, ప్రజాజ్యోతి:

పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీ హమాలీ బస్తీ 1,2,3 అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ రోహిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలలో తమ పిల్లల పేర్లు నమోదు చేయించుకుని వారి భవితకు పునాదులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయకుమారి, నాగమణి, మల్లికాంబ, సుజాత, ఆయాలు షాహీన్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ నగర్ కు అండగా ఉన్నాను ..అభివృద్ధి నా లక్ష్యం... ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూన్11(ప్రజా జ్యోతి).

మున్సిపాలిటీ ఆనుకొని ఉన్న జవహర్ నగర్ 13వ వార్డు అభివృద్ధికి నోచుకోక నిరుపేదలకు నేటికి సహాయము అందించలేక, కరెంటు వెలుగులు పంచ లేక,దిక్కుతోచని స్థితిలో మారుమూల గ్రామంగా నిలవడంతో,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దగ్గరికి జవహర్ నగర్ ప్రజలంతా వచ్చి మాకు కరెంటు కావాలి, నీటి సౌకర్యం కావాలని వేడుకోవడంతో వాళ్ళందర్నీ తీసుకొని సత్తుపల్లి శాసన సభ్యురాలు దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడి కరెంటు స్తంభాలకు 14 లక్షలు చెక్కు అందజేసి పవర్ సప్లై, వాటర్ సప్లై ఖచ్చితంగా వారికి అందాలని తెలియజేశారు. తర్వాత మంగళవారం రాత్రి జవహర్ నగర్ వెళ్లి పనులను పరిశీలించారు. కరెంట్ పోల్స్ నిర్మాణం శరవేగంగా జరుగుతుండగా ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా నూతనంగా మంజూరైన ఇందిరమ్మ కాలనీలకు ఆమె శంకు స్థాపన చేశారు. మీకందరికీ నేనున్నాను ఎవరూ ఇబ్బంది



పడవద్దు అని, వారితో మాటామంతి కలుపుకొని అక్కడ ఎక్కువ సమయం గడిపారు. తెలంగాణ రాష్ట్ర టి పి సి సి సెక్రెటరీ రావడంతో ఆనంద్ బాబు కేక్ కట్ చేసి పంపిణీ చేసి, మిఠాయిలను పంపిణీ చేసి సంతోషాలను వ్యక్తం చేశారు. ముందు ముందు ఉన్నతమైన పదవులు తోటి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్మాణం చేపట్టిన




జెండాల దిమ్మలను జెండా ఎగరవేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా, యూనిస్,రఫీ,గఫర్ రామారావు,షరీఫ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతినెలా ఐదో తారీకు బిల్లు చెల్లించండి ఏఐటీయూసీ

సత్తుపల్లి జూన్11(ప్రజా జ్యోతి).

ప్రతి నెల మధ్యాహ్నం భోజన కార్మికులకు ఐదో తారీకు లోపు బిల్లులు చెల్లించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులు మరియు ప్రభుత్వ పాఠశాల పనిచేస్తున్న స్కావెంజర్స్, సీపర్ల సమస్యలపై మండల విద్యాశాఖ అధికారికి నక్క రాజేశ్వరరావు కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత విద్యా సంవత్సరం రావాల్సిన మెనూ, బిల్లు,వేతనాలను తక్షణమే చెల్లించాలని అలాగే రానున్న రోజుల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇబ్బంది లేకుండా, ప్రతి నెల 5 తారీకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్, స్లీపర్స్ పెండింగ్ లో ఉన్నటువంటి మూడు నెలల వేతనం తక్షణమే విడుదల చేసి వారి ఖాతాలో, జంశాలని అలాగే స్వీపర్ల సమస్యను పరిష్కరించి వారికి కనీస వేతనంరూ ..26,వేలు చెల్లించాలని అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి .మండల అధ్యక్ష కార్యదర్శులు కే.బసవయ్య, టి.రామారావు మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కె వెంకమ్మ,మహదేవ లక్ష్మి, పొదిలి సావిత్రి,జరీనా,సీత, షేక్ రహీం మున్నీసా




సత్యవతి వెంకటలక్ష్మి. రాజ్యలక్ష్మి,కృష్ణవేణి స్కావెంజర్స్ యూనియన్ నాయకురాలు మహాలక్ష్మి సుశీల,శ్రీదేవి,షేక్ మున్ని, చిట్టెమ్మ,విజయ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు

ఇల్లందు, జూన్ 11, ప్రజాజ్యోతి:

గుండాల మండలంలో ప్రభుత్వ ఉ పాధ్యాయులుగా పని ఇల్లందు మండలం



మశివాగు గ్రామానికి చెందిన ఊకె కృష్ణ- రామేశ్వరి దంపతులు వారి కుమార్తె ఊకె నమశ్విత ను బుధవారం యంపిపిఎస్ ముత్తారపుకట్ట ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతిలో చేర్పించారు. వారి కుమార్తె గత సంవత్సరం వరకు తల్లిదండ్రులు ఖమ్మంలోని కార్పొరేట్ పాఠశాలలో చదివించారు. యంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో ఉ పాధ్యాయులు కబ్బాకుల రవి, అరె%శీ% రవికుమార్ ల పని విధానం, అంకితభావం, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధనను గమనించి తాము ఈ పాఠశాలలో చేర్పించామని తల్లిదండ్రులు ఊకె కృష్ణ- రామేశ్వరి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగించాలనే ఉద్దేశంతో తమకు కార్పొరేట్ పాఠశాలలో చదివించే ఆర్థిక స్తోమత ఉండి కూడా తమ కుమార్తెను యంపిపిఎస్ ముత్తారపుకట్ట ప్రభుత్వ పాఠశాలలో చేర్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని, వారి బోధన ద్వారా అన్ని వర్గాల ప్రజలకు గుణాత్మక విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగయ్యాయని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ కోరారు. ఈ నిర్ణయం పట్ల ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ, మసివాగు ముత్తారపుకట్ట గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరె%శీ% రవికుమార్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఈసం అంజమ్మలుఊకె కృష్ణ-రామేశ్వరీ దంపతులను అభినందించారు.

## ఆట పాటలతో విద్య ఏమైంది అబ్బా. సరైన సౌకర్యాలు లేని సర్కారు బడి.

గుండాల. ప్రజా జ్యోతి. 11. ఆటపాటలతో విద్యను అభ్యర్థించాల్సింది పోయి పుస్తకాలతో కుస్తీ పడాల్సి వస్తుంది విద్యార్థి తన వయసుకు మించి పుస్తకాలను మోస్తూ బయట ప్రపంచాన్ని లేకుండా పుస్తకాల మీదనే ఆధారపడి వస్తుంది పాఠశాలలో చదువుతోపాటు ఆటలు పాటలు అనేక అంశాలపై బోధించాల్సిన ఉపాధ్యాయులు నేడు పుస్తకాలపై ఆధారపడి పుస్తకంలో ఉన్న అంశం తప్ప సమాజంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి కుండా పోతున్నారు పుస్తకాల్లో ఉన్న పాఠ్యాంశాన్ని బోధించడానికి కాలపరిమితి సరిపోతుంది దీంతో విద్యార్థి పుస్తకాల తో కుస్తీపడి ఆటలో పాటలు అన్ని మర్చిపోవాల్సి వస్తుంది దానికి తోడు పాఠశాలలో పీఈటీలు లేకపోవడం ప్రధాన కారణం పాఠశాలలో సౌకర్యాలు లేక ప్రవేటు వైపు మొగ్గుచూపుతున్నారు పాఠశాల సౌకర్యాలు ఉ పాధ్యాయుల కొరత అంశాలతో ప్రభుత్వ పాఠశాలను వదిలి ప్రవేట్ పాఠశాల వైపు చూస్తున్నారు ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటుకు దీటుగా చేయాల్సిన పాలకులు పాఠశాలలపై దృష్టి పెట్టకపోవడం విచారకరం గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిస్థాయి మండల విద్యాశాఖ అధికారులు లేకపోవడం జిల్లా విద్యాశాఖ అధికారుల పాఠశాలలపై పర్యవేక్షణ లేకపోవడం సరైన టైంలో పాఠ్యపుస్తకాలు రాకపోవడం అనేక కారణాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యను నేర్చుకోవాల్సి వస్తుంది దీనికి తోడు స్థానికంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు పట్టణ ప్రాంతాల నుండి రాకపోకలు సాగించడం పాఠశాల అభివృద్ధికి ఇబ్బందిగా మారుతుంది ఈసారైనా పాలకులు అధికారులు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ప్రయత్నం చేసి పాఠశాలలను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు

## ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలి.

లక్ష్మీదేవిపల్లి, జూన్ 11, ప్రజాజ్యోతి :

లక్ష్మీదేవి పల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం సీతారాంపురంలో తల్లి పేరుతో మొక్కలు నాటే





కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ బిజెపి కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ తల్లితోపాటు తాము ఒక మొక్క నాటి దేశంలో వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు కార్యక్రమంలో బిజెపి నాయకులు బాదావత్ వినోద్ కుమార్, తారా సింగ్, లక్ష్మణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు


## సిపిఐ పాల్వంచ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

### మండల కార్యదర్శిగా తిరిగి ఎన్నికైన వీసంశెట్టి పూర్ణచంద్రరావు.

### సహాయ కార్యదర్శిగా తిరిగి ఎన్నికైన గుండాల నాగరాజు.

పాల్వంచ(రూరల్),జూన్ 11,ప్రజా జ్యోతి:

సిపిఐ పాల్వంచ మండల నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం మండల పరిధిలోని పాండురంగాపురం లో జరిగిన సిపిఐ పాల్వంచ మండల 19వ మహాసభ జరిగింది వివిధ సమస్యలుపై చర్చించి





డిమాండ్ల సాధనకు తీర్మానాలు చేశారు. అనంతరం నూతనంగా 91మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కార్యదర్శిగా వీసంశెట్టి పూర్ణచంద్రావు,సహాయ కార్యదర్శిగా గుండాల నాగరాజు లు తిరిగి ఎన్నిక అయ్యారు వారితో పాటు 39 మందితో కార్యవర్గం,91 మందితో కౌన్సిల్ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భూభారతి చట్టంతో రైతులకు వరం ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూన్11(ప్రజా జ్యోతి).

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తయారు చేసిన భూభారతి చట్టం రైతులకు వరంగా ఉంటుందని,సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని తుంబురు గ్రామంలో రైతు సదస్సులు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ఆమె హాజరై అనంతరం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు కష్టపడి, పెద్ద పెద్ద, మేధావులు సలహాలు తీసుకొని,భూభారతి చట్టాన్ని



తయారు చేశారని, గతంలో ధరణి ఏ మాత్రం రైతులకు ఉ పయోగపడలేదని ఇప్పటికీ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నిటిని చూసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కులు ఎంతో కష్టపడి చట్టాన్ని రూపు దిద్దారు అని అన్నారు. ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు పాసుబుక్ తెప్పించుకునే విధంగా చూసుకోవాలి, భూభారతి చట్టంతోనే నాకు లబ్ధి పొందింది,అనే తోరణి లోప్రతి ఒక్కరూ ఉండాలన్నారు. ప్రతి రైతు తమ భూమి సమస్య తాసిల్దార్ కార్యాలయంలో పరిష్కరించుకోవాలని, అక్కడ వీలుపడకపోతే ఆర్డీవో ఆఫీస్ లో తెలుసుకోవాలని, అక్కడ వీలుపడకపోతే కలెక్టర్ కార్యాలయంలో తెలుసుకోవచ్చుని, లేదంటే నా దగ్గరికి వచ్చిన సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారు. అనంతరం ఆమెను సొసైటీ కార్యాలయం సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్ గౌడ్,తాసిల్దార్ సత్యనారాయణ, డిటి శివ, ఆర్ఐ జానీ మియా,సొసైటీ అధ్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి,సీఈవో రత్నం, బంగారు రాజు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల యోగక్షేమాలే నాకు ముఖ్యం ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూన్11(ప్రజా జ్యోతి).

ప్రజలు యోగక్షేమాలే నాకు ముఖ్యమని నన్ను వాళ్ళు గెలిపించుకున్నారు కాబట్టి, వాళ్లకి ఏ లోటు లేకుండా చేస్తానని




సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం కొమ్మేపల్లి కాలనీలో అపరిశుభ్రతగా ఉ ందని వారు శాసనసభ్యురాలు దృష్టికి తీసుకురాగా, గత 15 రోజుల క్రితం కొమ్మిపల్లి కాలనీవాసులందరినీ కలుసుకొని వారి సమస్యలను సింగరేణి పిఓ దృష్టికి తీసుకెళ్లారు. మళ్లీ నేను 15 రోజులకు వస్తాను ఈ లోపు మొత్తం క్లియర్ కావాలని తెలియజేయడంతో ఆమె ఈరోజు వెళ్లారు. డ్రైనేజీ మొత్తం నీట్ గా ఉంచి,నీళ్లు నిలవకుండా తగు జాగ్రత్తలను తీసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ఆమె మాట్లాడుతూ ఏ సమస్య ఉ న్న కచ్చితంగా పరిష్కరిస్తానని,ఎవరు ఇబ్బంది పడవద్దు అని కాలనీవాసులందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు ఉన్నారు.

## సింగరేణి ఎయిడెడ్ హై స్కూల్ పాఠశాల ప్రారంభం

ఇల్లందు, జూన్ 11, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో నేటి నుంచి 2025- 26 విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభం కానున్నందున బుధవారం సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 -26 విద్యా సంవత్సరంలో పాఠశాల మొదటి రోజు నుండే విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఒలింపియాడ్, గేమ్స్, ఎన్సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్, కల్చరల్ లలో విద్యార్థులకు హెూలిస్టిక్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం ఎస్ఎస్సి రిజల్ట్స్ లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సింగరేణి విద్యార్థులు మంచి మార్కులు సాధించారని గుర్తు చేశారు. గొప్ప ఇన్ఫ్రా స్ట్రక్చర్ అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న సింగరేణి పాఠశాలను ఎంచుకోవాలని కార్మికులు, స్థానికులను కోరారు. అదేవిదంగా కొత్తగూడెం సింగరేణి డిగ్రీ కాలేజ్ లో గోల్డెన్ జూబ్లీని పురస్కరించుకొని బీఎస్సీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లర్నింగ్, బీఎస్సీ డేటా సైన్స్, బిఏ కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి నూతన కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించనున్నట్లు, అడ్వాన్స్ కోర్సులు అయినందున కార్మికులు, స్థానికులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. సుధాకర్, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మహబూబ్ నగర్ జూన్ 11 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )
జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరిశ్రమల ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశించారు. బుదవారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్



సమావేశ మందిరం లో సంబంధిత శాఖలతో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ, మున్సిపల్, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ భాగస్వామ్యంతో పరిశ్రమల స్థాపనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు, పరిశ్రమల స్థాపనకు పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరేట్ శాఖ 3 పెండింగ్ దరఖాస్తులు వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్ వాహనాలు ఇద్దరికీ, షెడ్యూల్డ్ తెగల వారికి ఒకటి ట్రాక్టర్, ట్రైలర్ 1, కార్, మారుతి డిజైర్ 1 వాహనాలకు, పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు.గ్రీన్ ఇండస్ట్రియల్ సెజ్,పోలేపల్లి సెజ్ లో స్ట్రీట్ లైట్ లు పాత వాటి స్థానం లో కొత్తవి, రోడ్డు పాచ్ వర్క్ రిపేర్ జులై లోగా పూర్తి చేయాలని టి.జి.ఐ.ఐ.సి అధికారులను ఆదేశించారు. కాంపౌండ్ వాల్ పడి పోయిన చోట నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఓపెన్ డ్రైన్ పైఫ్ లైన్ వర్క్ టెండర్ పిలిచినట్లు టి.జి.ఐ.ఐ.సి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్, ఎల్.డి.యం.భాస్కర్, టి.జి. ఐ. ఐ సి జోనల్ మేనేజర్ కె.నాగ రాజు, డిప్యూటీ డైరెక్టర్ గణేష్, డి.పి. ఓ పార్థ సారథి, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రఘు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పరిశ్రమలు రాకుండా మోకాలడ్డుతున్న బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ. 3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటు-కు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ది చెబుతారని అన్నారు.

# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

మొదటిపేజీ తరువాయి..

సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిలో 10 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా ఒకరు గంజాయి సేవించినట్లు- తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగ్లీతోపాటు ఆమె మేనేజర్ దున్నె మేఘరాజ్, అతని స్నేహితుడు దామోదర్‌రెడ్డి (గంజాయి సేవించిన వ్యక్తి), రిసార్ట్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ పార్టీలో 6 ఖాళీ మద్యం సీసాలతో పాటు- 4 ఫుల్ బాటిళ్ల మద్యం లభ్యమయ్యాయని తెలిపారు. ఈ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని, విదేశీ మద్యం బాటిళ్లు తీసుకొచ్చారన్న ప్రచారంలో నిజం లేదని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి సేవించిన వ్యక్తి దామోదర్ కూడా ఈ పార్టీలో తీసుకోలేదని, అంతకుముందు గంజాయి తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ పార్టీలో సౌండ్ అండ్ పొల్యూషన్, ఎక్సైజ్ పర్మిషన్, ఈవెంట్ పర్మిషన్ లేవని పోలీసులు తెలిపారు. పక్కా సమాచారంతో పార్టీపై దాడి చేసిన పోలీసులు పార్టీకి హాజరైన వారిలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ పార్టీకి బిగ్‌బాస్ ఫేమ్, నటి దివి వైద్య కూడా హాజరయ్యారు. దీంతో ఆమె పేరు కూడా ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అయితే తాజాగా ఈ విషయంపై దివి స్పందించారు. ఫ్రెండ్ బర్త్‌డే పార్టీకి పిలిస్తే వెళ్లాను కానీ, అక్కడ జరిగిన దానికి తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె పేర్కొంది. తాను నిజంగా తప్పు చేసుంటే ఆ మేరకు సాక్ష్యాలు ఉంటే.. తన ఫోటో వేయండని స్పష్టం చేసింది. కానీ, ఎలాంటి సాక్ష్యం లేకుండా తన ఫోటో వాడి నెగెటివ్ ప్రచారం చేస్తుంటే.. తన కెరీర్‌కు ఇబ్బంది కలుగుతుందని అంది.ఎంతో కష్టపడి ఇంతదూరం వచ్చాను. ఆ అమ్మాయి నా ఫ్రెండ్ బర్త్‌డే కాబట్టి వెళ్లాను. అక్కడ జరిగిన పరిస్థితులకు నేను కారణం అన్నట్లు-గా నా ఫోటో వేస్తున్నారు. మీ ఫ్రెండ్ పుట్టినరోజులో ఏదైనా పొరపాటు- జరిగితే మీరు బాధ్యత తీసుకుంటారా? కాదు కదా.. దయచేసి నా ఫోటోలు వాడకండి. నాకు ఇబ్బంది అవుతుంది అంటూ దివి ఆడియో విడుదల చేసింది. మంగ్లీ బర్త్‌డే పార్టీకి వెళ్లానే తప్ప అక్కడ జరిగిన పరిణామాలకు, తనకు ఎటు-వంటి సంబంధం లేదని దివి స్పష్టం చేసింది.

## ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులు వందకోట్ల మాటే

మొదటిపేజీ తరువాయి..

పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ నిర్ధరించింది. దీంతో నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు.వీటి విలువ కోట్లల్లో ఉ ంటుంది. తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేటలో ప్లాట్, కరీంనగర్‌లో 3 ఓపెన్ ప్లాట్లు-, అమీర్‌పేటలో వాణిజ్య భవనం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 3 ఇండిపెండెంట్ హౌస్‌లు, అతనికి సంబంధించి 16 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 19 ఓపెన్ ప్లాట్‌లు ఉన్నట్టు తేలింది. బహిరంగ మార్కెట్‌లో ఈ ఆస్తుల విలువ రూ.వందల కోట్లు- ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి

**ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి**

**ప్రతినెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి**

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్11:
ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం నారాయణపేట కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.... రాష్ట్రంలో దళితలపై అణిచివేత, అసమానత్వం,అట్రాసిటీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కమిషన్ నిరంతరం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో పెండింగ్ గా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. .అన్ని రకాల పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఇంకా రెండు గ్లాస్ ల పద్ధతి, కుల వివక్ష ఉన్నందున విచారం వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమాన్ని మమ అనిపించకుండా ఎస్ఐలు, తహసీల్దార్లు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. గతంలో మూడ్ మల్ ( మక్తల్) గ్రామంలో ఓ పూజారి దళితుల పట్ల వివక్ష తో ఆలయ ప్రవేశం కల్పించకపోవడంపై అందిన ఫిర్యాదుతో స్వయంగా తానే వచ్చి దళితులకు ఆలయ ప్రవేశం చేయించిన సంఘటనను ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం,రాజీవ్ యువ వికాసం పథకాలలో ఎస్సీ,ఎస్టీ కోటా పూర్తి స్థాయిలో ఖచ్చితంగా అమలు పరచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా వారికే కేటాయించాలని, నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని, కులాంతర వివాహాలు, అంబేద్కర్ విద్యా తదితర పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని పునరుద్ఘాటించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డి.వి.యం.సి)వెంటనే ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, నష్టపరిహారం చెల్లింపులు, రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలు వంటి జిల్లా ప్రొఫైల్‌ను వివరించారు. జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని,ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఉ మాపతి మాట్లాడుతూ.. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కులాంతర వివాహాల క్రింద 8 జంటలకు రూ 2.50 లక్షల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించామని తెలిపారు. నిధులు వచ్చిన వెంటనే మిగతా వారికి ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టి కోటా ప్రకారం





మంజూరు చేయాలని కమీషన్ చైర్మన్ పేర్కొన్నారు.
డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. 2023 లో మొత్తం 31 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా,వాటిలో అన్ని కేసులకు ఛార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగిందని, ఆ కేసులకు గాను రూ.14 లక్షల నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు.
2024 లో 34 కేసులు నమోదు కాగా వాటిలో ఒక కేసు విచారణలో ఉందని, మిగతా వాటికి ఛార్జ్ షీట్ దాఖలు చేశామని అందుకు గాను రూ. 20.50 లక్షల నష్టపరిహారం అందజేయడం జరిగిందన్నారు. ఇక ఈ సంవత్సరం 2025 లో ఇప్పటి వరకు 9 కేసులు నమోదు కాగా వాటిలో 3 ట్రయల్ లో ఉ న్నాయని, మిగతా 6 విచారణ కొనసాగుతోందని, వాటికి గాను రూ. 2 లక్షల నష్టపరిహారం చెల్లించడం జరిగిందని డిఎస్పి వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో నిందితులకు శిక్ష పడేలా బలమైన సాక్షాలను ప్రవేశ పెట్టాలని శిక్ష పడకపోతే సంబంధిత అధికారుల శ్రమ అంతా వృథా అవుతుందని కమీషన్ చైర్మన్ చెప్పారు. ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు అందించే నష్టపరిహారం విషయంలో జిల్లాకు ఇంకా ఎంత బడ్జెట్ రావాలో తెలిపితే తాను సి.ఎస్ ను సంప్రదించి మంజూరు చేయిస్తానని తెలిపారం సమీక్షలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ.. జిల్లాలో రైతు బీమా పథకం కింద 1052 మంది ఎస్సీ బాధిత కుటుంబాల ఖాతాల్లో రూ. 52.60 కోట్లు జమ చేయడం జరిగిందని, 245 మంది ఎస్టీ బాధిత కుటుంబాలకు రూ. 12.25 కోట్లను జమ చేసినట్టు తెలిపారు. అలాగే రైతు భరోసా పథకం కింద 24,521 మంది ఎస్సీలకు రూ. 27.31 కోట్లను, 10,079 మంది ఎస్టీలకు రూ.11.31 కోట్లను వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని చెప్పారు. ఇక రైతు రుణమాఫీ కింద 4770 మంది ఎస్సీ రైతులకి రూ.36.93 కోట్లు, 3121 మంది ఎస్టీ రైతులకు రూ. 25.44 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన వివరించారు. సి.పి. ఓ యోగానంద జిల్లాలో ఎస్సీ, ఎస్టీ జనాభా వివరాలను వెల్లడించగా, వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ ఎస్టీ అధికారులు, ఉద్యోగుల వివరాలను అధికారులు తెలిపారు. చివరగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి పోలీసు శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని, కమీషన్ చైర్మన్ సూచించిన సలహాలు, సూచనలను తప్పక పాటిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ.. జిల్లాకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు రావడం, సమీక్ష జరపడం సంతోషంగా ఉందని, చైర్మన్ సూచనలు, సలహాలతో తాము ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బాధితుల సమస్యల పై వినతి పత్రాలను స్వీకరించారు. కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,నీలా దేవి, రాంబాబు నాయక్,రెణికుంట్ల ప్రవీణ్, ఆర్డిఓ రామచంద్రనాయక్, జెడ్పి సీఈవో శైలేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, డీ టి డబ్ల్యు ఓ జనార్ధన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,కుల సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ పాఠశాల దుస్థితిపై చలించిన మధుయాష్కీ గౌడ్

**తనతోపాటు వచ్చిన అందరితో అప్పటికప్పుడు సహాయం చేయించిన మధుయాష్కీ గౌడ్**

**పాఠశాలకు మరమ్మత్తులు ప్రారంభం**

**జిల్లా మంత్రి కలెక్టర్ తో మాట్లాడి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ**

అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 11(ప్రజా జ్యోతి)
మాజీ ఎంపీ.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు,టిపిసిసి ప్రచార కమిటీ కార్యదర్శి మధు యాష్కి గౌడ్ బుధవారం బండ్లగూడ లోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.పాత గోడలు వర్షానికి కురిసే రేకుల షెడ్డు.. నేలపై ఎలుకలు చేసిన రంధ్రాలు చూసి చలించిపోయాడు. వెంటనే తన జేబులో నుంచి డబ్బులు తీశాడు. వచ్చింది ఫోటోలు దిగి షో చేయడానికి కాదు.. మీరు కూడా సహాయం చేయండి అంటూ తన వెంట వచ్చిన నాయకులు, కార్యకర్తలు అందరికీ ఒక హితబోధ చేశాడు. దీంతో తలా రూ.1000 సహాయం చేశారు. అందరి సహాయంతో పోగుపడిన డబ్బులతో.. ఆ పాఠశాల రేకుల షెడ్డు వర్షానికి కురవకుండా చేయడంతో పాటు వెను వెంటనే మరమ్మత్తుల పనులు ప్రారంభింప చేశారు. నాయకులు జనాల్లోకి వచ్చినప్పుడు పై పైన షో చేస్తుంటారు. ఇది చేస్తాం అది చేస్తామంటూ చెప్పి వెళ్తారు. కానీ అందుకు భిన్నంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు వ్యవహరిస్తూ తనదైన శైలిని చాటుకున్నారు.పర్యటనలో భాగంగా నాగోల్ డివిజన్ బండ్లగూడ స్కూల్ ను బుధవారం పరిశీలించారు. 100 మంది విద్యార్థులు ఉ న్న ఆ పాఠశాలను చూసి తక్షణం పై విధంగా స్పందించారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసి ఆ పనులు అయ్యేంతవరకు విద్యార్థులు ఎలా ఉ ండగలరని ఆలోచించారు. తక్షణం సహాయం చేయడం ఒక నాయకుడి విధిగా భావించి పాఠశాల భవనానికి మరమ్మత్తులు ప్రారంభించారు. అంతే కాకుండా కుర్చీలు, టేబుల్స్ ను తాను పంపిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నూతన పాఠశాల భవనం నిర్మాణంపై డీఈఓ తో పాటు ఇతర ఉ న్నతాధికాలతో మాట్లాడారు. పాఠశాల నిర్మించే కొంత మేర స్థలానికి సంబంధించి కోర్ట్ కేసు ఉన్నందున .. మిగతా స్థలంలో పాఠశాల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారు, కలెక్టర్ తో మాట్లాడి పాఠశాల భవన నిర్మాణం చేయిస్తామని స్థానికులతో ఆయన పేర్కొన్నారు.బండ్లగూడ పాత గ్రామంలో అడ్డగోలుగా తోవ్వేసిన రోడ్లను పరిశీలించారు. జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఆయన.. తవ్వేసిన తర్వాత వెంటనే కొత్తగా రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వెంటనే రోడ్డు నిర్మించే చర్యలు ప్రారంభించాలని సూచించారు. బండ్లగూడ లోని మహిళా భవనాన్ని సందర్శించారు. ఆ భవన ప్రాంగణంలోని స్థలంలో ఓపెన్ జిమ్ తో కూడిన పార్కును అభివృద్ధి చేయిస్తామని స్థానికులతో పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజీ ప్రకాష్ గౌడ్ గారు, బండ్లగూడ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెరుకు భవాని శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ




డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్,బుద్ధ సత్యనారాయణ, బీమిడి రామకృష్ణారెడ్డి, చెరుకు జంగయ్య గౌడ్, సహదేవ్ గౌడ్, పంగా గౌతం, తూర్పాటి జగదీష్, నూనెమూతల లక్ష్మయ్య, టి నారాయణ, కే రాఘవేందర్ గౌడ్, తూర్పాటి సతీష్, ఎన్ రాఘవేందర్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.



# ప్రభుత్వ బడిబాట విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పూల బాట

**బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలి**

**ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో నైపుణ్యం గల గుణాత్మక విద్య**

**కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక కల్పన**

**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 11 :
ప్రభుత్వ బడిబాట విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పూల బాట అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మంభోజిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి, ఆవుసులపల్లి ప్రాథమికొన్నత పాఠశాల వరకు (10 కిలోమీటర్ల) 10 కె రిలే వాకింగ్ సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి




రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,సంబంధిత ఉపాధ్యా యులు, వ్యాయామ ఉపాధ్యా యులు, మెదక్ పట్టణ యువత , పోలీస్ యంత్రాంగంతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ బడిబాట కార్యక్రమం 10 కె రిలే వాక్ కార్యక్రమాన్ని మంబోజి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ జెండా ఊపి ప్రారంభించారు.ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా, చేపట్టిన బడిబాట కార్యక్రమ 10 కె రిలే వాక్ ఉత్సాహభరితంగా ప్రభుత్వ విద్యా విధానాల వివరాలను ఉపాధ్యాయులు జిల్లా అధికారుల యువత బాలల చదువు భవితకు వెలుగు, ప్రభుత్వ బడిలో చేరండి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి, మన పాఠశాల మన అందరి పాఠశాల సరికొత్త నినాదాలతో పురవీధులు మారుమోగాయి. ఈ బడిబాట కార్యక్రమం 10 కె రిలే వాకింగ్ సంబంధించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నిష్ణాతులైన ఉ పాధ్యాయులతో సరికొత్త సాంకేతిక విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మంచి మౌలిక వసతులు




కల్పించడం జరిగిందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయడం కోసం ఈ అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు.వినూత్న విద్యా విధానాలతో సరికొత్త ఆలోచనలతో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని దానికి అనుగుణంగా జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో పాఠశాలకు వెళ్లనీ విద్యార్థులు ఎవరూ ఉ ండకూడదనే ఉద్దేశం కొద్దీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.స్థానికంగా ఉన్న అంగన్వాడీ టీచర్, పంచాయతీ సెక్రెటరీ తో కలిసి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇల్లు, ఇల్లు తిరుగుతూ పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. అనంతరం వారికి మంచి భవిష్యత్తు ఉంటుందనే విషయాన్ని వారికి వారి తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. జిల్లాలో పాఠశాలకు వెళ్లనీ విద్యార్థులు ఎవరు ఉండకూడదనే ఉద్దేశం కొద్దీ నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉ ంటుందన్నారు... ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారని . తమ పాఠశాలలోని ప్రత్యేకత లను తెలుపుతూ కరపత్రాలను రూపొందించి, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రచార కార్యక్ర మాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఆవుసులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా వివరించి. విద్యార్థుల నమోదును పత్రాలను కలెక్టర్ స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో , ఇతర జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967